


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు

# చైతన్యరథం

e-paper








రూ.50 లక్షలు చెల్లిస్తున్న అదృశ్య శక్తి ఎవరు?



ఇసుక దోపిడీ సొమ్మంతా..

## తాడేపల్లి ప్యాలెస్‌కే









జగన్‌రెడ్డి దంపతులు

## హిందూ మతవిశ్వాసాలను గౌరవించలేరా?





# మహాపురుషుడి మైలురాళ్లు




## మహిళా విశ్వవిద్యాలయం

సమాజంలో సగ భాగం ఉన్న మహిళల విద్యాభివృద్ధి కోసం 1983లో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని తిరుపతిలో స్థాపించిన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### మెరుగైన విద్య కోసం...

1996లోనే ఉన్నత పారశాలలో కంప్యూటర్ విద్యని ప్రవేశపెట్టి 1.5 లక్షల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంతోపాటు 1998లో 88,438 విద్యా కమిటీలు, 47,655 మంది విద్యా వాలంటీర్లను నియమించారు మన చంద్రన్న



- టి.డి. జనార్ధన్




# బీసీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి జగన్‌రెడ్డి?

తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : 41 అసెంబ్లీ స్థానాలు బీసీలకు

101 98% హామీల అమలు అంటే ఇదేనా?




## 41 సీట్లు ఇస్తానని 36 సీట్లకే పరిమితం

## మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# ఇసుక దోపిడీ సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్‌కే!

- అన్నాక్యాంటీన్, జలధారను అడ్డుకున్న దుర్మార్గులు
- జనం ఇంటిముందు చెత్తపోస్తున్న సైకో ప్రభుత్వం
- మద్యనిషేధమంటే జె-బ్రాండ్ల మద్యాన్ని అమ్మడమా?
- బాదుడే బాదుడులో లోకేష్... విద్యుత్ నిలిపివేత



అమరావతి: రాష్ట్రంలో ఇసుక మొత్తాన్ని తమ బినామీలకు అప్పగించి ఫ్రీగా దొరికే ఇసుకను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బంగారంలా మార్చారు,మన ఇసుక బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై తరలించి వందల కోట్లు దోచుకుంటున్నారు,దోచుకున్న సొమ్మంతా నేరుగా తాడేపల్లి ప్యాలస్ కే చేరుతోందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. అక్రమ సంపాదనకోసం జగన్‌రెడ్డి లక్షలాది మంది కార్మికుల బతుకులను ఛిద్రం చేశారని మండిపడ్డారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం దేవరపల్లి అగ్రహా రంలో జరిగిన కార్యక్రమంలో లోకేష్ పాల్గొన్నారు. స్థానిక నేతలతో కలసి ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నారా లోకేష్ పర్యటిస్తుండగా గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చీకటిలోనే యువనేత గ్రామాల్లో పర్యటించారు. దుగ్గిరాల వైసిపి నేత, దుగ్గిరాల మాజీ ఎంపిపి, మాజీ పిఎసిఎస్ ఛైర్మెన్ వెనిగళ్ళ శ్రీ కృష్ణ ప్రసాద్ నివాసానికి వెళ్లి లోకేష్ పరామర్శించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి లూథరన్ చర్చిలో యువనేత ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. బాదుడే బాదుడు కరపత్రం పంచుతూ వైసిపి పాలనలో పెరిగిన పన్నుల భారం, నిత్యావసర సరుకుల ధరలు గురించి వివరించారు. ఇంటిపన్ను, చెత్తపన్ను, కరెంట్ ఛార్జీలు పెంచడం, ఆర్టీసి ఛార్జీలు వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు లోకేష్ దృష్టికి తెచ్చారు. చిరు వ్యాపారులను ఆప్యాయంగా పలకరించి వారు ఎదుర్కుంటున్న సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉచితంగా తాగునీరు అందిచడానికి జలధార కార్యక్రమం ప్రారంభించాలని అనుకుంటే అడ్డుపడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఉచితంగా త్రాగునీరు అందించే జలధార కార్యక్రమం ప్రారంభించి తీరుతామనిఅన్నారు. ప్రజల దాహార్తి తీర్చే కార్యక్రమాలను ప్రభుత్వం చెయ్యదు.. మమ్మల్ని చెయ్యనివ్వదని తెలిపారు. ఆపన్నుల ఆకలితీర్చేందుకు మేము అన్న క్యాంటీన్ ప్రారంభిస్తే ఇలాగే అడుకున్నారు. వైసిపినేతలను ఏమనాలని ప్రశ్నించారు.

## 10రూపాయలిచ్చి వంద లాక్కుంటున్నారు!

కుడిచేత్తో పది రూపాయిలు ఇచ్చి ఎడమ చేత్తో వంద రూపాయిలు కొట్టేస్తున్న గజ దొంగ జగన్ అని లోకేష్ మండిపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో సంక్షేమం గోరంత... బాదుడే బాదుడు పేరుతో జగన్ దోపిడీ కొండంత...అడ్డగోలుగా పన్నులు పెంచి ప్రజల్ని జగన్ దోచుకుంటున్నారు. పన్నుల భారం తగ్గి సామాన్యులు బ్రతకాలంటే జగన్ ప్రభుత్వం పోయి చంద్రన్న ప్రభుత్వం రావాలని అన్నారు. మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతానన్న జగన్ ఇప్పుడు రాష్ట్రంలో తమ సొంత జె-బ్రాండ్స్ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. విషపూరితమైన మద్యాన్ని అమ్ముతూ ప్రజల్ని బలి తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోడ్లపై ప్రజలు పడుతున్న బాధలు తలుచుకుంటేనే బాధేస్తుంది. ప్రతి ఏడాది సిఎం రివ్యూల్లో రోడ్లను బాగు చెయ్యాలనే ఉత్తర్వులు ఇవ్వడం తప్ప ఒక్క చోట కూడా కొత్తగా రోడ్డు వెయ్యడం లేదు. అడ్డమైన కారణాలు చెప్పి సంక్షేమ కార్యక్రమాలు కట్ చేస్తున్నారు. కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్ తో సహా అన్ని కార్యక్రమాలు కట్ చేస్తున్నారు. ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్నారు. చెత్త పన్ను కట్టకపోతే విచక్షణలేకుండా ప్రజల ఇంటి ముందు చెత్త పోసే సైకో ప్రభుత్వం ఇది అని లోకేష్ మండిపడ్డారు.

# జగన్ రెడ్డి దంపతులు హిందూ మతవిశ్వాసాలను గౌరవించలేరా?

- సినీనిర్మాతలు, పారిశ్రామికవేత్తలకిచ్చే విలువ కలియుగ దైవానికి ఇవ్వరా?
- మూడున్నరేళ్లలో ఒక్కసారైనా సతీసమేతంగా వెళ్లే తీరిక లేకపోయిందా?

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)



ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఒకచోటకని బయలుదేరి మార్గమధ్యంలో వేరేచోటకు వెళ్లడం కొత్తేమీకాదు. తిరుమల పర్యటన కోసమని మంగళవారం బయలేరిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, ఆయన సతీమణి భారతిరెడ్డి నేరుగా తిరుపతి వెళ్లకుండా బేగంపేట వెళ్లారు.అక్కడ భారతిరెడ్డిని దించి అక్కడనుంచి ఒంటరిగా సిఎం తిరుమల బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిపై భారతిరెడ్డికి, జగన్ కుటుంబానికి మొదటినుంచి గౌరవం లేదు. బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించేటపుదు దంపతులిద్దరూ కలిసి ఇవ్వాలన్న సాంప్రదాయాన్ని ముఖ్యమంత్రి మూడేళ్లుగా మంటగలుపుతున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రత్యేక విమానంలో, అది కూడా ప్రభుత్వ ఖర్చుతో గన్నవరం నుంచి తిరుమలకు బయలుదేరిన జగన్ ఆకస్మికంగా తమ రూటుమార్చి బేగంపేట టెర్మినల్‌కు చేరుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు తన సతీమణి భారతీరెడ్డిని లోటస్ పాండ్‌లో దించడానికి సమయం ఉంది కానీ భార్యతో కలిసి తిరుమల వెళ్లడానికి సమయం లేకపోయింది. ముఖ్యమంత్రి దంపతులు VTARO Airways Dassult falcon 2000 మోడల్ ప్రత్యేక విమానంలో గన్నవరం నుంచి హైదరాబాద్ బేగంపేట టెర్మినల్‌కు చేరుకున్నారు. అక్కడ నుంచి భారతీరెడ్డి లోటస్ పాండ్ కు వెళ్లిపోగా ముఖ్యమంత్రి జగన్ ఒక్కరే హైదరాబాద్ నుంచి అదే విమానంలో రేణిగుంట చేరుకొని బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు ఒంటరిగా తిరుమల వెళ్లారు. సిఎం స్థానంలో ఉన్న నేత వ్యక్తిగత ఇష్టాఇష్టాలను పక్కనబెట్టి ఏదేని ప్రార్థనాస్థలానికి వెళ్లేటప్పుడు అక్కడి మతవిశ్వాసాలను, ఆచారాలను గౌరవించాల్సి ఉంది. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటూ ప్రజలకు మేలు జరగాలని ముందుగా గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తారు, కానీ దాన్ని కూడా తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరించటం వల్లే ప్రజలు ఇంతలా ఇబ్బందులు పడుతున్నారు.

ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, సినీ నిర్మాతలు, సినీనటులు వచ్చినపుడు సతీసమేతంగా కలిసి వారితో భోజనంచేసే జగన్‌రెడ్డి దంపతులు... బ్రహ్మోత్సవాలకు వెళ్లేందుకు మాత్రం గత 40నెలల్లో వారికి వీలు లేకపోయింది. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఒక్కసారి కూడా ఇంతవరకు సతీసమేతంగా తిరుమల బ్రహ్మోత్సవాలకు హాజరుకాలేదు. ఉగాది, సంక్రాంతి, శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో వేదపండితులు, అర్చకులు వెంకటేశ్వరస్వామి ప్రసాదం తీసుకుని ముఖ్యమంత్రి దంపతులను నివాసానికి వెళ్లి ఆశీర్వదించి ఆహ్వానించే సమయంలో కూడా ఒక్కసారి కూడా భారతి రెడ్డి హాజరు కాలేదు. తిరుమల విషయంలో కోట్లాది మంది హిందూ మత విశ్వాసాలను గౌరవించకుండా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పదేపదే అవమానిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పాలనాధిపతి స్థానంలో ఉన్న సిఎం అన్నిమతాలను సమదృష్టితో చూస్తూ వారివారి విశ్వాసాలను గౌరవించాల్సిందిగా తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తి చేస్తోంది. ఖైదీ సినిమాలో చిరంజీవి కోటిపల్లికి దారి అడిగి కొండపల్లికి వెళ్లిన చందంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తాను వెళ్తున్నట్లుగా చెప్పినచోటకు నేరుగా వెళ్లే అలవాటు లేదు. గతంలో దావోస్ కని బయలుదేరి వ్యక్తిగత పనులకోసం లండన్‌వెళ్లి ఆయన మీడి యాకు చిక్కినవిషయం రాష్ట్రప్రజలందరికీ తెలిసిందే. తాను ముఖ్యమంత్రి స్థానంలో ఉండటానికి కారణమైన కోట్లాదిమంది హిందూభక్తుల మనోభావాలను కూడా జగన్ రెడ్డి గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రజలతోనే యువనేత
















# అమరావతి రాజధానిపై మంత్రుల పిచ్చికూతలు!

## కావాలనే వారు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు • ఉత్తరాంధ్ర కోసం మూడేళ్లలో 3 ఇటుకలైనా పెట్టారా?

## అభివృద్ధి కాముకులెవరో, విధ్వంసకులెరో జనానికి తెలుసు • తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం: అమరావతి రాజధాని విషయంలో రాష్ట్రంలో మంత్రులు అవగాహన లేకుండా పిచ్చెక్కిన ట్లుగా మాట్లాడుతున్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శ్రీకాకుళంజిల్లా కోటబొమ్మాళి మం ఓడలం కొత్తపేటలోని కొత్తమ్మతల్లి ఉత్సవాల్లో పాల్గొ న్న అచ్చెన్న విలేకరులతో మాట్లాడుతూ అమరావతిని అభివృద్ధిచేసేందుకు రూ.10లక్షల కోట్లు ఖర్చవుతుం దని, రాష్ట్ర ఖజానా అంతా అమరావతి అభివృద్ధికే ఖర్చు చేస్తే రాష్ట్రాభివృద్ధి ఎలా సాధ్యమంటూ మంత్రు లు తప్పుడు మాటలు మాట్లాడటం సబబుకాదన్నారు. రాజధాని అభివృద్ధి కోసం రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం రాబోయే 15ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేయాల్సింది కేవలం 14వేల కోట్లరూపాయలు మాత్రమే. ఈ విషయం తెలిసి కూడా మంత్రులు ప్రజ లను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాజధాని రైతులు వారికి జరిగిన నష్టాన్ని రాష్ట్ర ప్రజా నీకానికి తెలియజేయాలని అమరావతి-అరసవెల్లి మహా పాదయాత్ర చేపడితే ఉత్తరాంధ్రలోని దద్దమ్మ మంత్రులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తే ఎవరూ వద్దన్నా రు, మా ప్రాంతం అభివృద్ధి చెందకూడదా అని వితం డవాదం చేస్తున్నారు, నిజంగా ఉత్తరాంధ్రపై ప్రేమే ఉంటే మూడున్నరేళ్ల పాలనలో ఎక్కడైనా మూడు ఇటు కలైనా పెట్టారాఅని నిలదీశారు. అమరావతి రాజధాని విశాఖకు వస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని మంత్రులు ప్రగల్భాలు పలుకుతున్నారు. ఉత్తరాంధ్రను దోచుకునేందుకే విశాఖ రాజధాని అంటూ వైసీపీ ప్రభుత్వం హడావుడి చేస్తోంది. ఈ మూడు సంవత్స రాల్లో ఉత్తరాంధ్రకు వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పగలరా? అని ప్రశ్నించారు.

### అమరావతి రైతులను వేధించడం దారుణం!

విభజిత ఆర్థిక కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం నాటి ముఖ్యమంత్రి చంద్రబాబువల్లే సాధ్య మని నమ్మి ఆయన ఇచ్చిన ఒక్క పిలుపుతో 34 వేల ఎకరాలు త్యాగం చేశారు. ఒక గజం స్థలం పోతేనే తలలు పగులగొట్టుకునే ఈరోజుల్లో రాష్ట్రం కోసం ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఇంత భారీఎత్తున భూములిచ్చిన రైతులను జగన్ ప్రభుత్వం అడుగడుగు నా అవమానిస్తూ వేధించడం దారుణమని అచ్చెన్నా యుడు పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాం లో ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషిచే శాం, తోటపల్లి ప్రాజెక్టును పూర్తిచేశాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి టెండర్లు పిలిచాం, నేషనల్ హైవే ప్రాజెక్టులు తీసుకొచ్చాం, ఐటిపరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామని తెలి పారు. ఈ మూడున్నర సంవత్సరాల జగన్‌రెడ్డి పాలన లో ఒక్కటంటే ఒక్కపరిశ్రమ కూడా ఉత్తరాంధ్రకు తీసుకురాలేదు. విశాఖతోపాటు ఉత్తరాంధ్రను అడ్డగో లుగా దోచుకొని నాశనంచేసి సిగ్గు లేకుండా మాట్లా డుతున్నారని దుయ్యబట్టారు. విజ్ఞులైన ఉత్తరాంధ్ర ప్రజ లు ఈ విషయాలన్నీ గమనించాలి. అమరావతి రైతు లు చేస్తున్న పాదయాత్రకు రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీలు సహకరిస్తున్నాయి. అందరూ కలిసి వారి కి సంఘీభావం తెలపాలని కోరారు. పాదయాత్రను చెడగొట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం పెట్టారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏం మాట్లాడాలో అర్థం కాక వైసీపీ మంత్రులు,ఎమ్మెల్యేలు దుమ్మా కొట్టారు. జగన్ ఎన్నికలకు ముందు ఒకమాట, తర్వాత ఒకటి మాట్లాడి ప్రజల్లో చులకనయ్యారు. ఆ పరిస్థితి తమకు రాకూడదనే వైసిపి ప్రజాప్రతినిధులు ఆ సమావేశానికి దూరంగా ఉన్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# శ్రీవారి వద్ద సంప్రదాయాన్ని తుంగలో తొక్కిన జగన్‌రెడ్డి

- సతీ సమేతంగా పట్టువస్త్రాలు సమర్పించని ఒకే ఒక సీఎం జగన్
- పండితుల మాటలంటే లెక్కలేనితనం
- దేవాదాయ శాఖ నిధులు దారి మళ్లింపు
- టీడీపీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి ధ్వజం



అమరావతి: తిరుమలలో సంప్రదాయాలను జగన్ రెడ్డి తుంగలో తొక్కారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జూమ్ వీడియో సమావేశం ద్వారా మంగళవారం ఆయన విలేకరుల తో మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా....

గత ముఖ్యమంత్రులు సతీసమేతంగా తిరుమలలో శ్రీవెంకటేశ్వరునికి పట్టువస్త్రాలు సమర్పించేవారని, జగన్ ఆ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారు. హింద సంప్రదాయంపై జగన్‌రెడ్డికి చిన్న చూపు.ప్రజలు పట్ల లెక్కలేని తనం ప్రదర్శిస్తున్నారు. సంప్రదాయాలను గౌరవించాలని టీడీపీ, యావత్ హిందు సమాజం తరపున డిమాండ్ చేస్తున్నాం. అన్యమతస్థుడైన జగన్ రెడ్డి తిరుపతికి వెళ్లినప్పుడు డిక్లరేషన్ పై సంతకం చేసి వెళ్లడంలేదు.శ్రీవారికి సతీసమేతంగా పట్టు వస్త్రా లను సమర్పించడంలేదు. హిందు సమాజ మనోభావా ల్ని, దేవాలయాలను కాపాడాలి. జగన్‌రెడ్డి వివాహ ఆహ్వాన పత్రికలో క్రిష్టియన్లుగా పేర్కొన్నారు. జగన్ పెళ్లి పులివెందులలోని ఓ కళాశాలలో క్రిష్టియన్ సం ప్రదాయం ప్రకారం పాస్టర్ అధ్వర్యంలో జరిగింది. క్రిష్టియన్ సాంప్రదాయం ప్రకారం సంతాకాలు పెట్టి రిజిష్టరు చేసుకున్నారు. జగన్‌రెడ్డి చెల్లెలు షర్మిల పెళ్ళి కూడా వెస్లీ చర్చ్‌లో క్రిష్టియన్ సంప్రదాయం ప్రకార మే జరిగింది.

### లోటస్ పాండ్ ఇల్లే ఓ శిలువ

లోటస్ పాండులోని జగన్ ఇంటినిచూస్తే పెద్ద సిలువ కనపడుతుంది. జగన్‌రెడ్డి కుటుంబంలో ఏం జరిగినా క్రిష్టియన్ సంప్రదాయం ప్రకారం జరుగు తుంది.జగన్‌రెడ్డి తల్లి విజయమ్మ ఎక్కడకు వెళ్లినా బైబి ల్ తీసుకొని వెళతారు. క్రిష్టియన్‌గా ఉన్న జగన్ హిం దూ సంప్రదాయాన్ని కూడా గౌరవించాలి. స్వామివారి కి పట్టువస్త్రాలు సతీసమేతంగా సమర్పించాలి. ఇది అనాదిగా వస్తున్న ఆచారం.గతమూడేళ్ళుగా జగన్‌రెడ్డి సతీసమేతంగా ఏనాడూవెళ్లలేదు. ఆవిధంగా పట్టువస్త్రా లను సమర్పించకపోతే అరిష్టమని పండింతులు హె చ్చరిస్తున్నారు. సతీసమేతంగా సమర్పించడం ముఖ్య మంత్రికి ఇష్టం లేకపోతే ఆ బాధ్యత దేవాదాయశాఖ మంత్రికి అప్పగించాలి.అందుకు ఎవరూ అభ్యంతరం తెలుపరు. గతంలో వేరే మతానికి చెందిన సోనియా గాంధీ, అబ్దుల్ కలాం వచ్చినప్పుడు డిక్లరేషన్ మీద సంతకాలు చేశారు. జగన్‌రెడ్డి డిక్లరేషన్‌పై సంతకం ఎందుకు చేయడంలేదు? ప్రభుత్వం, టీటీడీ అధికారులు సమాధానం చెప్పాలి. జగన్‌రెడ్డి ఈసారి అయినా డిక్లరేషన్‌పై సంతకం చేయాలి.

### 200పైగా దేవాలయాలపై దాడులు

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినతరువాత దాదాపు 200పైగా దేవాలయాలపై దాడులుజరిగాయి. ఏ ఒక్క దేవాలయానికి జగన్‌రెడ్డి వెళ్లి తెలుసుకుంది లేదు. దేవాలయ భూములు, మానస ట్రస్ట్ ఆస్తులపై ఉన్న శ్రద్ధ దేవాలయాల పరిరక్షణపై లేదు. అంతర్వేదిలో జరిగిన సంఘటన తరువాత సీబీఐ విచారణ వేస్తాం అని ప్రభుత్వం చెప్పింది. ఇప్పటివరకు విచారణకు ఆదేశించకుండాగాలికి వదిలేశారు.నిధులు దారి మళ్లింపు,అన్యాక్రాంతం జరుగుతున్నా దేవాలయాలను కాపాడే బాధ్యత ప్రభుత్వం తీసుకోవడం లేదు. ఉత్త రాంధ్ర అయోధ్యగా పేరొందిన 400ఏళ్ళ చరిత్ర ఉన్న శ్రీరాములు విగ్రహాన్ని ధ్వంసంచేస్తే నేటికీ ఎవరు చేశారని తెలుసుకునే ప్రయత్నం ప్రభుత్వం చేయ లేదు. తిరుపతిలో ముఖ్యమంత్రి పర్యటన కోసం అనేక ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. ఫ్లెక్సీలు పెట్టకూడదని ఒక పక్క ముఖ్యమంత్రే చెబుతారు. కానీ నేడు ఏ విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారో ప్రజలకు సమాధానం చెప్పాలి. దేవాదాయ శాఖ నుంచి రూ.144కోట్లుదారి మళ్లించడం నిజంకాదా అని దీపక్‌రెడ్డి ప్రశ్నించారు.

# 'దళితులపై దాడుల కానుక పథకం' ప్రవేశపెట్టరా జగన్‌గారు?

## తాడిపత్రిలో కౌన్సిలర్ విజయ్‌కుమార్‌పై వైసీపీ గూండాల దాడికి ఖండన

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి: రాష్ట్రంలో 'దళితులపై దాడుల కాను క పథకం' వంటిది ఏదైనా ప్రవేశపెట్టరా జగన్‌రెడ్డి గారు అని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజ రాపు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు వరుసపెట్టి దళితులపై దాడులు చేస్తున్నా రని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిస్థితి యథా లీడర్ తథా క్యాడర్ అన్నట్లుందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న తెలుగుదే శం నేతలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్రమ కేసులు బనాయించి జైలు పాలుపాలు చేస్తుంటే, ఆయ న్నే ఆదర్శంగా తీసుకుంటున్న వైసీపీ గూండాలు జిల్లా ల్లో దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. పుట్ట పర్తి సత్యసాయి జిల్లా తాడిపత్రిలో టీడీపీ కౌన్సిలర్‌పై వైసీపీ మూకలు దాడి చేయడాన్ని ఆయన ఖండించా రు. ఆ దాడి అమానుషమని పేర్కొన్నారు.

**వివాదరహితుడు విజయకుమార్**

తాడిపత్రి 33వ వార్డు కౌన్సిలర్ విజయకుమార్ స్థానిక సమస్యలపై చురుగ్గా పనిచేస్తారని, వివాదాల కు దూరంగా ఉంటారని పేరున్నట్లు తెలిపారు. అలాంటి వ్యక్తిపై దాడి చేయడం హేయమన్నారు. ఉదయం వాకింగ్ ముగించుకుని ఇంటికి వెళ్తున్న విజయకుమార్‌ను పాత మునిసిపల్ కార్యాలయం దగ్గర ముందే కాపుగాసిన వైసీపీకి చెందిన నలుగురు ముస్లిం యువకులు కర్రలతో దాడి చేశారన్నారు. దాడిలో విజయ్ కుమార్ గాయపడ్డినట్లు తెలిపారు.

**వారంలో రెండో దాడి**

తాడిపత్రిలో రెండు రోజుల వ్యవధిలో ఇది రెండో దాడని తెలిపారు.దాడికి గురైన ఇద్దరూ దళితులనన్నా రు.జగన్మోహన్‌రెడ్డి దళితులపై కక్షగట్టారని,మూడేళ్లు గా దళితులపై వరుసగా దాడులు జరుగుతూనే ఉన్నా యని, అయినా వైసీపీ ప్రభుత్వం చోద్యం చూస్తోందే కానీ ఏఒక్కరిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. పెద్దారెడ్డి తాడిపత్రిలో జగన్‌ను మించి నియంతలా వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రిలో శాంతి భద్రతలకు పెద్దా రెడ్డి,వైసీపీ నేతలువిఘాతం కలిగిస్తున్నారన్నారు. తాడి పత్రి మునిసిపాలిటీలో టీడీపీ జయకేతనం ఎగరేసిం దనే అక్కసుతోనే బెదిరించి,భయపెట్టి పెత్తనం చేయా లనుకుంటున్నారని ధ్వజమెత్తారు. త్వరలో పెద్దారెడ్డి అరాచకాలకు అడ్డుకట్ట పడుతుందని హెచ్చరించారు. టీడీపీ కౌన్సిలర్‌పై దాడిచేసిన వైసీపీ గూండాలపై పోలీసులు కేసు నమోదుచేసి వెంటనే అరెస్ట్ చేయా లని కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.



## శ్రీవారి సాక్షిగా ప్రమాణం చేస్తారా...

### జగనాసుర రక్తచరిత్ర అని ఒప్పుకుంటారా?

### వివేకా హత్యపై జగన్‌కు లోకేష్ సవాల్

అమరావతి: మాజీ మంత్రి వైఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసులో తమకు ఎలాంటి సంబం ధం లేదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ, నారా లోకేశ్ మరోసారి స్పష్టం చేశారు. వివేకా గారి హత్యతో నాకు, నా కుటుంబానికి సంబంధం లేదని 14-4-21న కలియుగ ఆరాధ్య దైవం వెంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రమాణం చేశాను. బాబాయ్ హత్యతో మీకు, మీ కుటుంబ సభ్యులకు సంబం ధం లేదని శ్రీవారి సాక్షిగా ప్రమాణం చెయ్యడా నికి సిద్ధమా జగన్‌రెడ్డి? తిరుమల వెళ్తున్న మీరు ప్రమాణం చేస్తారా? లేక బాబాయ్‌పై గొడ్డలి పోటు జగనాసుర రక్త చరిత్ర అని ఒప్పు కుంటారా? అంటూ ట్విట్టర్‌లో లోకేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# కమీషన్లకు కక్కుర్తిపడి పోస్టుల అమ్మకం

## అంగన్వాడీ-డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

అమరావతి: కమీషన్లకు కక్కుర్తిపడి పోస్టులు అమ్ముకుంటున్నారని టీడీపీ అంగన్వాడీ-డ్వాక్రా సాధి కార సంస్థ రాష్ట్రఅధ్యక్షురాలు ఆచంట సునీత విమ ర్శించారు. ఏపీ మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శిరిని మంగళవారం ఆమె కలిసి వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ మూడు న్నరేళ్లుగా జీతాల పెంపు లేక, నెలవారీ జీతాలు సక్ర మంగా అందక అంగన్వాడీలు ఎన్నోఇబ్బందులు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు గ్రేడ్ - 2 సూపర్‌వైజర్ పోస్టుల పదోన్నతులకు పరీక్షలుపెట్టా రు కదా... ఏళ్ల తరబడి ఎదురుచూపులకు ఫలితం ఉంటుందని ఆశించిన అంగన్వాడీలకు ఆ సంతోషం ఎంతోసేపు నిలవలేదని చెప్పారు. అంగన్వాడీ సూపర్ వైజర్ల పోస్టుల పదోన్నతి పరీక్షల్లోనూ అధికార పార్టీ నేతలు అవినీతికి పాల్పడిన విషయాన్ని డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సూపర్‌వైజర్ పోస్టుల పదోన్న తికి సంబంధించి 45 మార్కుల రాత పరీక్ష నిర్వహణ వరకకు సవ్యంగానే జరిగిందన్నారు. ఆ పరీక్షల్లో ఉత్తీ ర్ణులైన వారికి 5 మార్కుల స్పోకెన్ ఇంగ్లీష్ ఆడియో పరీక్ష పెట్టడాన్ని మాత్రం ఒక పద్ధతి లేకుండా గందర గోళం చేశారని మండిపడ్డారు. రాత పరీక్షకు సంబం ధించిన కీ విడుదల చేయకుండా, అభ్యర్థులకు మార్కు లు విడుదల చేయకుండానే ఆదరాబాదరగా ఆడియో పరీక్ష నిర్వహించడం పలు అనుమానాలకు తావిస్తోం



దన్నారు. ఇంటర్వ్యూకు ముందు అభ్యర్థుల మార్కుల లిస్ట్ బయటపెట్టాలనే ప్రభుత్వ నిబంధనను ఎందుకు తుంగలో తొక్కారని ప్రశ్నించారు.

**స్త్రీ శిశు, సంక్షేమశాఖ ఆదేశాలు కొంతమందికే అందడం ఏంటి?**

స్పోకెన్ ఇంగ్లీష్ వీడియోను రికార్డు చేసి పంప మన్న స్త్రీ శిశు, సంక్షేమశాఖ ఆదేశాలు రాత పరీక్ష రాసిన కొంతమంది అంగన్వాడీలకే ఎందుకు చేరాయ ని అడిగారు. దీనికితోడు కొన్ని జిల్లాల్లో ఇంటి దగ్గరే వీడియో రికార్డుచేసి పంపమని అంగన్వాడీలకు వైసీపీ కి చెందిన స్థానిక నేతలు చెబుతున్నట్లు సమాచారం ఉందని చెప్పారు. దీనిపై మీ స్పందనేంటని అడిగారు. ఇంటి నుంచి పంపిన వీడియో ద్వారా మెరిట్ నిర్ధా రించడం ఎంతవరకూ సబబని ప్రశ్నించారు. ఇంట ర్వ్యూ లేకుండా మార్కులు వేయడమంటని ప్రశ్నించా రు. అంగన్వాడీల ఉద్యోగాలకు సంబంధించిన అంశా న్ని ఇంత గందరగోళంలోకి నెట్టడం సరికాదన్నారు. అంగన్వాడీల పదోన్నతుల వ్యవహారంలోభారీగా డబ్బు లు చేతులు మారాయని తెలుస్తోందని చెప్పారు. కమీ షన్ల కోసం కక్కుర్తి పడిన పలువురు వైసీపీ నేతలు సూపర్ వైజర్ పోస్టింగులను అవినీతిమయం చేస్తుంటే చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నిం చారు. ఇప్పటికైనా స్త్రీ, శిశు సంక్షేమశాఖ దీనిపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తిచేశారు. వైసీపీ నేతల కమీషన్ల కక్కు ర్తికి అడ్డుకట్టవేయాలని, అభ్యర్థుల మార్కుల లిస్ట్‌ను విడుదల చేయాలని, సూపర్ వైజర్ పోస్టుల భర్తీలో నెలకొన్న గందరగోళాన్ని తొలగించాలని, అక్రమాలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవా లని ఆచంట సునీత డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, జనరల్ సెక్రటరీ కూరగంటి ప్రవీణ, అఫీషియల్స్ స్పోక్స్ పర్సన్ యార్లగడ్డ రాధిక, రాష్ట్ర అంగన్వాడీ మీడియా కోఆర్డినేటర్ బొప్పన నీరజ, రాష్ట్ర సోషల్ మీడియా బొల్లినేని జ్యోతిశ్రీచౌదరి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సొంటి ఈశ్వరి, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ చెరుకూరి మాధవి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వేంపాటి విజయలక్ష్మి, కృష్ణాజిల్లా పార్లమెంటు అధ్యక్షురాలు పొదిలి లలిత, కె.లక్ష్మీకుమారి, వజ్రమ్మ, మొవ్వా శైలజ తదితర మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసులో ఒకసారి వాదనకు రూ.50 లక్షలు చెల్లిస్తున్న

# అదృశ్య శక్తి ఎవరు?

- వివేక హత్య కేసుకు అడ్డు తగులుతున్న అదృశ్య శక్తి ఎవరు?
- సీబీఐనే భయపెడుతున్న ఘనులు
- చెల్లి సునీతకే రక్షణ లేకుంటే రాష్ట్రంలో మహిళా భద్రత ఎక్కడ?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

అమరావతి: వివేక హత్య కేసుకు అడుగడుగునా అడ్డు తగులుతున్న అదృశ్య శక్తి ఎవరు? అని తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ఆంధ్రప్రదేశ్‌ని కుదిపేసిన జగన్‌రెడ్డి బాబాయి వివేకానంద హత్య కేసు సంచలనంగా మారినవిషయం జగద్విదితం. దర్యాప్తుకు అడ్డుపడుతున్న అజ్ఞాత వాసి ఎవరు? వివేక హత్య కేసులో ముద్దాయిగా ఉన్న వ్యక్తులకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందెవరు?వారిని కాపాడేందుకు సుప్రీం కోర్టులోఒక్కసారి వాదించేందుకు రూ.50లక్షలు తీసుకునే లాయర్లని నియమిస్తున్న అదృశ్యశక్తి ఎవరు? అభిషేక్ మనూ సింగ్వి లాంటి ప్రఖ్యాత లాయర్లని నియమించిందెవరు?

### సీబీఐనే భయపెడుతున్న ఘనులు

కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులను భయపెడుతున్నదెవరు? దేశంలో ఎన్నడూ సీబీఐ అధికారులని బెదిరించిన సంఘటనలు చూడలేదు. దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి బెయిల్ మంజూరు చేయడానికి లోకల్



కోర్టు నిరాకరించింది. హైకోర్టు కూడా బెయిల్ ఇవ్వలేదు. దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి బెయిల్ కోసం సుప్రీం కోర్టుని ఆశ్రయించడానికి రూ.50 లక్షలు ఫీజు చెల్లించి అభిషేక్ మనూ సింగ్వని నియమించుకునేంత ధనవంతుడు కాదు. అతనికి సాయంచేస్తున్న అదృశ్య శక్తి ఎవరో ప్రజలందరికి తెలియాలి. గ్రీన్ ట్రిబ్యూనల్ దగ్గర పోలవరం గురించి మాట్లాడటానికి వెళ్లాల్సిన అభిషేక్ మనూ సింగ్వి వివేక హత్య కేసు ముద్దాయి దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి బెయిల్ మంజూరు చేయించే పనిలో ఉన్నారు. జగన్‌రెడ్డికి పోలవరం,5 కోట్ల ఆంధ్ర ప్రజలు ఏమైనా పర్వాలేదా? వైసీపీ ప్రభుత్వం న్యాయవాదులకు ఖర్చు చేస్తున్నా దానిపై సుప్రీం కోర్టు వివరణ కోరింది. అయినా సిగ్గు,ఎగ్గు లేకుండా విలేకరుల సమావేశం పెట్టిఏదేదో మాట్లాడుతున్నారు. ప్రభుత్వం చట్టాలు, న్యాయస్థానాలు, పోలీసులు, ఎవరికీ బయపడటం లేదనేది ప్రజలు తెలుసుకోవాలి. ఇటువంటి వారికి ఓట్లేసి గెలిపించకూడదని ప్రజలు తెలుసుకోవాలి.జీవోలు ఇచ్చి మరీ లాయర్లకి అడ్వాన్సుటా కోటి రూపాయలు చెల్లించారు.అడ్వాన్సే కోటి ఉంటే మొత్తం ఫీజు ఎంతఉంటుందో? లాయర్‌కి ఇంత పెద్ద మొత్తంలో ఫీజు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా ఉండదు. వీటన్నిటి వెనుక ఉన్న అదృశ్య శక్తి ఎవరో బయట పెట్టాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

### శివశంకర్ రెడ్డిని మించిన కుట్రదారులు ఎవరు?

ఆ కేసులో శివశంకర్‌రెడ్డిని మించిన కుట్రదారులు ఎవరున్నారో జనానికి తెలియాలి. అదృశ్య శక్తులెవరో విచారణ జరిపి బయట పెట్టాలి. శివశంకర్ రెడ్డి సాక్ష్యులని ప్రభావితం చేసే శక్తివంతుడని సుప్రీం కోర్టు నిర్ధయానికి వచ్చింది. వివేక కూతురు సునీత తమకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించమని కడప ఎస్పీ, పోలీసులని కోరిందంటే, రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఉందా? మండుటెండలో ఢిల్లీ వీధుల్లో తన తండ్రి మరణానికి కారణమైన వారికి శిక్ష పడేలా చేయటం కోసం తిరుగుతున్న సునీతకు అన్నగా జగన్‌రెడ్డి విచారణ జరిపిస్తానని భరోసా ఇవ్వలేకపోయారు. ముద్దాయిలకు శిక్ష పడేలా చేస్తానని చెప్పలేక పోయారు. తన చెల్లెలకు అండగా నిలబడలేని వ్యక్తి, రాష్ట్ర మహిళలకు అండగా నిలబడతారా?

### ప్రేమ, అభిమానంలేని మనిషి జగన్ రెడ్డి

జగన్‌రెడ్డి వివాహం, తన చెల్లెలు సునీతారెడ్డి వివాహం ఒకే రోజు జరిగాయి. ఆ విశ్వాసం, ప్రేమ, అభిమానం కూడ లేవు జగన్‌రెడ్డికి. ఆడపిల్లకి సాయం చేయలేని, మానవత్వంలేని పదవులు ఉంటే ఎంత, ఊడితే ఎంత. సొంత చెల్లి షర్మిలను రాష్ట్రంలో అడుగు పెట్టడానికి వీల్లేకుండా తరిమికొట్టారు. సొంత చెల్లెల్లకు న్యాయం చేయలేని అన్న రాష్ట్రంలోని మహిళల్ని అక్కచెల్లెమ్మలని అండగా ఉంటానని చెప్పడం హాస్యాస్పదం. మీ అరాచకత్వం, దౌర్జన్యం, నిరంకుశత్వం, దుర్మార్గంతో సీబీఐ మీద కూడ కేసులు బనాయిస్తున్న పరిస్థితి. తమ మీదే కేసులు పెడుతున్నారని హైకోర్టుని సీబీఐ ఆశ్రయించిన ఘనత ఆ అదృశ్య శక్తిది కాదా అని వర్ల రామయ్యాయ ప్రశ్నించారు.

---

## తాడిపత్రిలో టిడిపి దళితనేతలే లక్ష్యంగా దాడులు

- కౌన్సిలింగ్ పేరుతో థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు
- డిఎస్పీ చైతన్యను సస్పెండ్ చేసి విచారణ జరపండి
- మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు డిమాండ్

రాయదుర్గం: తాడిపత్రి నియోజకవర్గంలో పోలీసు అధికారుల సహకారంతో వైసీపీ గూండాలు టిడిపి దళిత నాయకులే లక్ష్యంగా దాడులు చేస్తున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. మంగళవారం ఉదయం ఆయన రాయదుర్గంలో విలేకర్లతో మాట్లాడుతూ తాడిపత్రి డి.ఎస్పీ చైతన్య ప్రోద్బలంతో వైసీపీ గుండాలు పెట్రేగిపోతున్నారన్నారు. టీడీపీ దళిత కౌన్సిలర్లనే లక్ష్యంగా చేసుకుని వరుస దాడులకు వైసీపీ మూకలు తెగబడుతున్నాయన్నారు. డిఎస్పీ చైతన్య ఏకపక్షంగా వ్యవహరిస్తూ, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. కౌన్సెలింగ్ పేరుతో టీడీపీ నాయకులనుస్టేషన్‌కు పిలిపించి చితకబాదుతున్నారని కాలవ ఆవేదన వ్యక్తం చేశారు. రెండురోజుల కిందట తాడిపత్రి 30వ వార్డు కౌన్సిలర్ మల్లికార్జునపై వైసీపీ గూండాలు దాడి చేసి, తీవ్రంగా కొట్టారు. అడ్డొచ్చిన మల్లికార్జున తల్లీచెల్లిపై కూడా దౌర్జన్యం చేశారు. తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రోద్బలంతో గతంలో కూడా వైసీపీ గుండాలు కౌన్సిల ఓర్ మల్లికార్జునపై దాడికి పాల్పడ్డారు. మంగళ వారం ఉదయం 33వ వార్డు కౌన్సిలర్ విజయ్ పై వైసీపీ కార్యకర్తలు దాడి చేయడం క్షీణించిన శాంతి, భద్రతలకు నిదర్శనం. తాడిపత్రిలో చోటుచేసుకుంటున్న వరుస సంఘటనలపై పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కాల్వ శ్రీనివాసులు కోరారు.



టిడిపి స్థానిక ప్రజాప్రతినిధులపై దాడులతో తెలుగుదేశం పార్టీ నాయకులను భయ కంపితులను చేయాలనే దుర్మార్గమైన ఆలోచనలకు వైసీపీ నాయకులు తెరలేపడం ప్రజాస్వామ్యా నికి ప్రమాదకరం. దళిత టీడీపీ కౌన్సిలర్లపై వైసీపీ గూండాలు చేస్తున్న వరుస దాడులకు తెలుగుదేశం పార్టీ భయపడే ప్రసక్తే లేదు. తాడిపత్రిలో తెలుగుదేశం కౌన్సిలర్లు, నాయకు లపైన జరుగుతున్న దాడులపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా ఎస్పీని కాలవ శ్రీనివాసులు కోరారు. రాజకీయ దాడులను ప్రోత్సహిస్తున్న డీ.ఎస్పీ చైతన్యను వెంటనే సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న జగన్ రెడ్డి

- జగన్ కేసులు వాదించడానికి ప్రభుత్వ సొమ్ము చెల్లింపు
- ముకుల్ రోహత్గికి ఇచ్చే సొమ్ముతో లక్షల మంది పేదల కడుపునింపొచ్చు
- ఓబుళాపురం కేసులో ఏపీ ప్రభుత్వ పిటిషన్ ఎందుకు?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు



అమరావతి: రాష్ట్రంలో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యధాతథంగా... ప్రభుత్వ సొమ్మును జగన్‌రెడ్డి అనవసర కేసులకు వినియోగిస్తున్నారు. ఈ తంతు గత మూడున్నరేళ్లుగా కొనసాగుతోంది.దేశంలోని ఏ రాష్ట్రమైనా న్యాయపరమైన హక్కుల కోసం, ఇతర రాష్ట్రాలతో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల సాధనకు, రాష్ట్ర ప్రయోజనాల కోసం హైకోర్టు, సుప్రీం కోర్టు ప్రభుత్వ, ప్రైవేటు లాయర్లని నియమించుకుంటుంది. ఏపీలో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత అతని మీద, అతని కుటుంబం మీద ఉన్న సీబీఐ, ఈడీ కేసులు వాదిస్తున్న లాయర్లను వినియోగించుకుంటున్నారు.ప్రభుత్వం తరపున కోట్ల రూపాయలు లాయర్లకు ముట్టజెబుతున్నారు. అవసం లేని కేసులలో కూడా వాళ్లని లాయర్లగా ఏపీ ప్రభుత్వం తరపున నియమిస్తున్నారు.వారికి కోట్ల రూపాయల ప్రజాధనం ఫీజులు రూపంలో చెల్లిస్తున్నారు. గతంలో అనేకసార్లు ఇది రుజువైంది.

**నీళ్లలా ప్రజాధనం ఖర్చు**

పోలవరం పై గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన జడ్జిమెంట్ మీద ఓ ఎన్జీవో ఆర్గనైజేషన్ సుప్రీం కోర్టుకు వెళ్లింది. ఆ కేసును వాదించడానికి అమిత్ షేక్ షింగ్రి అనే ప్రైవేటు లాయర్‌ని నియమించారు. అతను హాజరు కాకపోవడంతో అప్పటికప్పుడు వెంకట్రామయ్యను తీసుకొచ్చారు. ఇలా ఎంతో మందిని లాయర్లుగా నియమించి ప్రజాధనాన్ని నీళ్ళ లాగా ఖర్చు పెడుతున్నారు. జగన్‌రెడ్డి తీరును చూసి సుప్రీం కోర్టే నివ్వెరపోయింది. ఏ రాష్ట్రం కూడా ప్రైవేటు లాయర్లని నియమించుకోవడం లేదు. గంటకు లక్షల రూపాయలు ఫీజులు తీసుకొనే లాయర్లని ప్రభుత్వం నియమించింది. అసలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాయరు ఎవరు? ఎందుకు ఇంతమందిని నియమిస్తున్నారు? ప్రభుత్వం ఖర్చులపై నోటీసు ఇవ్వాల్సివస్తుందని సుప్రీం కోర్టు బెంచి సీరియస్ కామెంట్స్ చేసింది.

**కోర్టులు చివాట్లు పెట్టినా ప్రయోజంలేదు**

ఎన్ని సార్లు హైకోర్టు, సుప్రీం కోర్టులు రాష్ట్ర ప్రభుత్వానికి చీవాట్లు పెట్టినా చీమ కుట్టినట్లుగా కూడా లేదు. ప్రభుత్వం చేస్తున్న లోపాల్ని ఎన్ని సార్లు ఎత్తి చూపించినా ప్రయోజనంలేదు. ప్రైవేటు లాయర్లని నియమించి సాధించిందేంటో శ్వేత పత్రం విడుదల చేయాలి. అమరావతిని ధ్వంసం చేయడానికి ముకుల్ రోహత్గికి అనే సీనియర్ లాయర్‌ని నియమించి రూ.5కోట్లు ముట్టచెప్పారు. వందల కోట్లు ఏ విధంగా ఖర్చు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలి. దేశంలో ఏరాష్ట్రం చేయని ఖర్చు ఆంధ్ర రాష్ట్రం చేస్తుందనేది వాస్తవం. జగన్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన అడ్వకేట్ జనరల్ శ్రీరామ్,అడిషనల్ అడ్వకేట్ జనరల్ సుధాకర్‌లు ఏం చేస్తున్నారు? ప్రభుత్వానికి అడ్వకేట్ జనరల్, లాయర్లు లేరా? ఉన్నవాళ్ళు పనికి రారా? సుప్రీం హైకోర్టులలో జగన్‌రెడ్డి సీబీఐ కేసులని వాదించే లాయర్లను ఎందుకు తీసుకొస్తున్నారు? నిమ్మగడ్డ కేసు, భారతి సిమెంటు కేసులు, సాక్షి పేపరు కేసులు వాదించేవారిని ఎందుకుతీసుకొస్తున్నారు? వీటన్నింటికి జగన్‌రెడ్డి సమాధానంచెప్పాలి. వందల కోట్లు ప్రజాధనాన్ని వృధాచేయడమే కాకుండా రాజధాని అమరావతిని దెబ్బతీయాలని చూస్తున్నారు.ముకుల్ రోహత్గికి ఇచ్చిన రూ.5కోట్ల రూపాయలతో అన్న క్యాంటిన్‌ని పెట్టి ఎంతో మంది పేదప్రజల కడుపునింపొచ్చు. ప్రతిదాంట్లో అంతులేని అవినీతి జరుగుతోంది.

**లాయర్లకు ఇచ్చేది ప్రభుత్వ సొమ్ము... వాదించేది జగన్ కేసులు**

లాయర్లకి ఇచ్చేది ప్రభుత్వ డబ్బు. వాదించేది జగన్‌రెడ్డి వ్యక్తిగత కేసులు. మూడేన్నరేళ్లలో జగన్‌రెడ్డి గెలిచిన కేసు ఒక్కటైనా ఉందా? ఓబుళాపురంలోని లక్ష కోట్ల విలువైన ఖనిజాన్ని దొంగలించి, ఆస్తులన్నీ సీజ్ అయి, సంవత్సరాల తరబడి జైల్లో ఉన్న గాలి జనార్థన్ రెడ్డికి మేలు చేయడానికి ప్రైవేటు లాయర్లని పెట్టారు. ఓబులాపురం మైన్స్ ని గాలి జనార్ధన రెడ్డికి ఇవ్వడానికి అభ్యంతరం లేదని పిటిషన్ వేశారు. ఇది క్విడ్ ప్రోకో కాదా, వాటాలు పంచుకొనే తీరు కాదా?

**ఓబుళాపురం కేసులో ఏపీ ప్రభుత్వ పిటిషన్ ఎందుకు?**

ఏపీ ప్రభుత్వం ఓబుళాపురం కేసులో ఎందుకు పిటిషన్ వేసింది. అసలు ఇన్ని ఏళ్లు ఎందుకు ఆ కేసుని పెండింగ్ పెట్టారు. త్వరితగతిన విచారణ జరిపి నేరస్థులు ఎవరో తెల్చాలని సుప్రీం కోర్టు చెప్పింది. 2012లో జగన్‌రెడ్డి మీద పెట్టిన కేసులు కూడా త్వరితగతిన విచారణ జరపాలని కోర్టులు కోరుతున్నాయి. వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన ముద్దాయి శివ శంకర్‌రెడ్డి తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింగ్వి నిన్న బెయిల్ పిటిషన్ వేశారు. అదే అభిషేక్ సింగ్వి పోలవరం తరపున ప్రభుత్వ డబ్బుతో నియవితులయ్యారు. రఘురామకృష్ణం రాజుని సీబీఐ అధికారులు కొట్టిన కేసులు, అమరావతి రైతులకు వ్యతిరేక కేసులు అన్నీ జగన్‌రెడ్డి తన వ్యక్తిగత కేసులు విచారిస్తున్న లాయర్లకే అప్పగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి కోట్ల రూపాయల ఫీజులు చెల్లిస్తున్నారు. రాష్ట్ర ప్రజల ధనాన్ని లూటీ చేస్తూ సొంత కేసుల లాయర్లకి ముట్ట చెబుతున్న జగన్‌రెడ్డి తీరుని ఖండిస్తున్నాం. 2014విభజన చట్టంలో హక్కుల్ని సాధించడం కోసం ఏ ఒక్క సీనియర్ లాయర్‌ని అయిన నియమించారా?. ఎవరి మీద అయిన కేసులు వేశారా? పక్క రాష్ట్రం తెలంగాణ నుంచి విభజన చట్టంలో మనకు రావాల్సిన ఆస్తులు చాలా ఉన్నాయి. వాటిపై ఏం కేసులు వేశారు. ఒక్క అడ్వకేట్‌ని నియమించారు. ఆఖరికి రూ.6.25 కోట్లు కరెంటు బకాయిలు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించిన తరువాత కూడా ఆ డబ్బుల్ని తెచ్చుకోలేని అసమర్థుడు, చేతకాని దద్దమ్మ జగన్‌రెడ్డి కాదా?అని బొండా ఉమ ప్రశ్నించారు.

# హిందువుల మనోభావాలను జగన్ గౌరవించాల్సిందే!

**టీడీపీ వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండీ రాకేష్**



అమరావతి: అన్నికులాలు, మతాలను సమదృష్టితో చూడాల్సిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నుంచే హిందూ సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని టీడీపీ రాష్ట్ర వాణిజ్యవిభాగం అధ్యక్షులు దూండీ రాకేష్ పేర్కొన్నారు. జగన్ వ్యక్తిగతంగా ఏ మతాన్ని విశ్వసించినా ఎవరికీ అభ్యంతరం లేదని, అయితే కోట్లాది హిందువుల మనోభావాలకు సంబంధించిన అంశంలో ఆయన అప్రమత్తంగా, సున్నితంగా వ్యవహరించాల్సి ఉందని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి అన్యమతస్థుడైనందున ఆయన బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలంటే ఎప్పటినుంచో తిరుమలలో ఉన్న ఆచార, సంప్రదాయాలను గౌరవించాలన్నారు. ముందుగా జగన్ డిక్లరేషన్ ఇచ్చాకే తిరుమల వెళ్లాలన్నారు. భార్యాసమేతంగా మాత్రమే ఉత్సవాలకు హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. సంప్రదాయాన్ని తుంగలో తొక్కిన జగన్ హిందువుల మనోభావాలను కాలరాశారని మండి పడ్డారు. హిందు ధర్మంపై, తిరుమల పవిత్రతపై జగన్‌రెడ్డికి నమ్మకం లేదని, వాటిపై ఏనాడూ జగన్ శ్రద్ధ చూపలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక గత 40 నెలల్లో తిరుమలలో యథేచ్ఛగా అన్యమత ప్రచారం జరుగుతున్నా అడ్డుకోలేద న్నారు. ఉత్సవాల సమయంలో వెంకటేశ్వర స్వామి గుడిపై అన్యమత చిహ్నాలు ప్రదర్శించినట్లు తెలిపారు.

దేవాలయాలపై దాడులు జరిగితే ఖండించని వ్యక్తి జగన్‌రెడ్డి అన్నారు. హిందు సంప్ర దాయంపై ఏమాత్రం గౌరవం ఉన్నా డిక్లరేషన్ ఇవ్వాలని, అది ఇచ్చిన తర్వాతే స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించాలని డిమాండ్ చేశారు. జెరుసలేం భార్యతో కలిసి వెళ్లిన జగన్ రెడ్డి తిరుపతికి భార్యతో దర్శనానికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు.

# జాతీయం
NATIONAL NEWS

## ఆషా పరేఖ్‌కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు

న్యూఢిల్లీ: భారతీయ చలనచిత్రరంగంలో అత్యున్నత పురస్కారం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు 2020 సంవత్సరానికి ప్రముఖ హిందీ నటి ఆషా పరేఖ్‌ను ఎంపిక చేసినట్లు కేంద్ర సమాచారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. భారతీయ చలనచిత్ర రంగానికి చేసిన కృషికి గుర్తుగా ఆమెకు ఈఅవార్డును బహూకరించనున్నట్లు తెలిపారు. శుక్రవారం జరిగే 68వ జాతీయ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమంలో ఫాల్కే అవార్డును ఆమెకు అందజేస్తారు. 1992లో కేంద్ర ప్రభుత్వం ఆమెను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. 95చిత్రాల్లో నటించిన ఆషా పరేఖ్‌కు 79 ఏళ్లు. చిన్న వయసులోనే ఆమె సినీరంగ ప్రవేశంచేశారు. 1952లో రిలీజైన ఆస్మాన్ చిత్రంలో ఆమె బాలనటిగా నటించారు. దిల్ దేకే దేకో, కటీ పతంగ్, తీస్రీ మంజిల్,బహారోంకే సప్నే, ప్యార్ కా మౌసమ్, కారవాన్ లాంటి హిట్ చిత్రాల్లో ఆమె నటించారు. ఘోరా కాగజ్ టీవీ షోలో కూడా ఆమె కీలక పాత్రను పోషించారు. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గతంలో రాజ్‌కపూర్, అక్కినేని నాగేశ్వరరావు, బీఎన్ రెడ్డి,ఎల్వీ ప్రసాద్, బి.నాగిరెడ్డి, కె.విశ్వనాథ్,రజనీకాంత్, లతామంగేష్కర్, మృణాల్ సేన్, అమితాబ్ బచ్చన్ తదితరులు అందుకున్నారు.

# సుప్రీం కోర్టు విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభం



న్యూఢిల్లీ: సుప్రీం కోర్టు కార్యకలాపాల ప్రత్యక్ష ప్రసారం మంగళవారం ప్రారంభమైంది. ప్రత్యక్ష ప్రసారాలకు అత్యున్నత ధర్మాసనం అనుమతించడంతో రాజ్యాంగ ధర్మాసనం పరిధిలోని మూడు కేసుల విచారణను ప్రత్యక్ష ప్రసారం చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాల్లో అనేక కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. సర్వోన్నత న్యాయస్థానాన్ని కూడా సమాచార హక్కు పరిధిలోకి తీసుకువచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలు జరుగుతున్నాయి. కోర్టు కార్యకలాపాలు ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ప్రస్తుతం కోర్టు కార్యకలాపాల ప్రత్యక్ష ప్రసారాల కోసం యూట్యూబ్‌ను ఉపయోగిస్తున్నారు. ఇది సరైన విధానం కాదని కె.ఎన్. గోవిందాచార్య అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్ సోమవారం విచారణకు వచ్చింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు.లలిత్, జస్టిస్ ఎస్.రవీంద్ర భట్, జస్టిస్ జె.బి.పార్దీవాలాల ధర్మాసనం దానిని పరిశీలించింది. కోర్టు కార్యకలాపాలను యూట్యూబ్ వంటి ప్రైవేటు సోషల్ మీడియా సంస్థల ద్వారా ప్రసారం చేయడం సరికాదని గోవిందాచార్య తరపు న్యాయవాది విరాగ్ గుప్తా వాదించారు. ఈ ప్రసారాలకు ఆ సంస్థ కాపీరైట్ హక్కులను అడుగుతుందని చెప్పారు. 2018 నాటి ఓ తీర్పు ప్రకారం న్యాయస్థానాల్లో రికార్డయిన, ప్రసారమయిన మొత్తం సమాచారంపై కాపీరైట్ హక్కు కోర్టుకే ఉంటుందని గుర్తుచేశారు. యూట్యూబ్ నిబంధనల ప్రకారం ఆ సంస్థకు కూడా కాపీరైట్ కోరే హక్కు ఉందని తెలిపారు. యూట్యూబ్‌ను ఉపయోగించడం తాత్కాలిక ఏర్పాటేనని ధర్మాసనం తెలిపింది. ఇందుకోసం సొంత ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించింది. కాపీరైట్‌పై తగిన జాగ్రత్తలు తీసుకుంటామని పేర్కొంది. తదుపరి విచారణను వచ్చే నెల 17కి వాయిదా వేసింది.

# రాజస్థాన్‌లో కొనసాగుతున్న రాజకీయ సంక్షోభం

## గెహ్లాట్ విధేయులు ముగ్గురికి కాంగ్రెస్ షోకాజ్ నోటీసు

## అధిష్టానాన్ని కలవడానికి ఢిల్లీకి చేరిన పైలట్ ◆ ట్రబుల్ షూటర్ ఆంటోనికి ఢిల్లీకి పిలుపు

న్యూఢిల్లీ/జైపూర్: రాజస్థాన్ కాంగ్రెస్‌పార్టీలో రాజకీయ సంక్షోభం కొనసాగుతూనే ఉంది. క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడ్డారని ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ అనుయాయులు ముగ్గురికి కాంగ్రెస్ అధిష్టానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. రాజస్థాన్ వెళ్లిన పార్టీ పరిశీలకులు అక్కడి పరిస్థితిపై పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి నివేదిక సమర్పించారు. గెహ్లాట్‌కు తెలిసే ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా సమావేశమైనట్లు ఆ నివేదికలో పేర్కొన్నారు.

రాజస్థాన్‌లో నెలకొన్న సంక్షోభానికి కారణమైన మంత్రి శాంతి ధరివాల్, మంత్రి, అసెంబ్లీలో కాంగ్రెస్ చీఫ్ విప్ మహేష్‌జోషి, ఎమ్మెల్యే ధర్మేంద్ర రాథోడ్‌లపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పరిశీలకులు సిఫారసు చేశారు. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌పై ఎలాంటి చర్యలకు సిఫారసు చేయలేదు.

### ట్రబుల్ షూటర్ ఆంటోనికి పిలుపు

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్‌గా పేరుపొందిన కేంద్ర రక్షణ శాఖ మాజీ మంత్రి, కేరళ మాజీ ముఖ్యమంత్రి ఆంటోనిని సోనియాగాంధీ పిలిపించారు.

81 ఏళ్ల ఆంటోని రాజకీయాలకు ఇటీవలే స్వస్తి చెప్పి కేరళ వెళ్లిపోయారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల్లో ఒకరిగా పేరున్న ఆంటోనికి మిస్టర్ క్లీన్ ఇమేజ్‌తో పాటు, చిక్కుల్లో ఆదుకునే ట్రబుల్ షూటర్‌గా కూడా పేరుంది. రాజస్థాన్‌లో పరిస్థితులు చక్కదిద్దే బాధ్యత ను సోనియా గాంధీ ఆంటోనికి అప్పగించే అవకాశం ఉంది.

కాగా, దాదాపు 16 మంది మంత్రులు, 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ను ఆయన నివాసంలో కలిశారు. పార్టీ రాష్ట్ర శాఖలో గందరగోళం మధ్య నాయకుడికి సంఘీభావం తెలిపారు.

### బీజేపీ ఆట మొదలైంది: మంత్రి ఖచారియావాస్

బీజేపీ ఆట మొదలైందని, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ), ఆదాయపు పన్ను శాఖ, సీబీఐ అధికారులు రాజస్థాన్‌లో కూర్చున్నారని మంత్రి ప్రతాప్ సింగ్ ఖచారియావాస్ చెప్పారు. జైపూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజస్థాన్‌లో కొనసాగుతున్న రాజకీయ సంక్షోభం మధ్య, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి బిజెపి మళ్లీ కుట్ర పన్నిందని ఆరోపించారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా వ్యతిరేకం కాదని ఆయన చెప్పారు.




# ఉక్రెయిన్‌కు రష్యా కొత్త అణు హెచ్చరిక

## కీవ్, ఈయు దేశాలకు పుతిన్ షాక్



మాస్కో: బాల్టిక్ సముద్రం కింద రెండు రష్యన్ సహజ వాయువు పైప్‌లైన్‌లలో పెద్ద లీకేజీలను పరిశోధించడానికి యూరోపియన్ దేశాలు ఉత్సాహం చూపుతున్న నేపథ్యంలో మాస్కో షాకిచ్చింది. రష్యా నాలుగు ఉక్రేనియన్ ప్రాంతాలను స్వాధీనం చేసుకునేందుకు ముందస్తుగా బిల్లులు పెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ ఫలితాలను విడుదల చేయడం ప్రారంభించిన అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్, పశ్చిమ దేశాలకు మంగళవారం సరికొత్త అణు హెచ్చరికను జారీ చేశారు. యూరప్‌కు రష్యా గ్యాస్ సరఫరాలో కోతలకు సాంకేతిక సమస్యలే కారణమని చెప్పిన క్రెమ్లిన్ ఎవరు కారణమని చెప్పకుండానే విధ్వంసాన్ని తోసిపుచ్చలేమని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై ఫిబ్రవరి 24 దాడి చేసినప్పటి నుండి అనేక దేశాల్లో సహజ వాయువు, ఆహార సంక్షోభం తలెత్తింది. ఇది కఠినమైన పాశ్చాత్య ఆంక్షలు, రష్యా ప్రతీకార చర్యలకు దారితీసింది. రష్యా భద్రతా మండలి డిప్యూటీ చైర్మన్ డిమిత్రి మెద్వెదేవ్ మంగళవారం మాట్లాడుతూ... ఇటీవలి వారాల్లో రష్యా బలగాలు బలమైన ఉక్రేనియన్ ప్రతిఘటనలను ఎదుర్కొన్న నేపథ్యంలో కొత్తగా స్వాధీనం చేసుకున్న భూభాగాన్ని రక్షించడానికి వ్యూహాత్మక అణ్వాయుధాలను ఉపయోగించేందుకు సిద్ధమని తెలిపారు. మెద్వెదేవ్ హెచ్చరిక మునుపటికి భిన్నంగా ఉంది. మాస్కో ఉక్రెయిన్‌ను అణ్వాయుధాలతో కొట్టినప్పటికీ నాటో మిలిటరీ కూటమి అణు యుద్ధానికి గురికాదని తెలిపారు. "ఈ ఎపిసోడ్‌లో నాటో నేరుగా వివాదంలో జోక్యం చేసుకోదని నేను నమ్ముతున్నాను" అని మెద్వె దేవ్ టెలిగ్రామ్ పోస్ట్‌లో తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో రష్యాలో పాక్షికంగా ఆక్రమించబడిన ఉక్రెయిన్‌లోని నాలుగు ప్రాంతాలను రష్యాలో విలీనం చేయాలా, వద్దా అనే అంశంపై వచ్చిన మొదటి ఫలితాల్లో అత్యధిక మెజారిటీలు రష్యాకు అనుకూలంగా ఉన్నాయని రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ ఆర్ఐఎ తెలిపింది. ఐదురోజుల ప్రజాభిప్రాయ సేకరణ బూటకమని కైవ్, పశ్చిమ దేశాలు దుమ్మెత్తిపోశాయి. దానిని తాము గుర్తించబోమని తెలిపాయి. తుపాకీ పడగనీడలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణపై కొత్త శిక్షాత్మక ఆంక్షలు విధించాలని ఉక్రెయిన్ యూరోపియన్ యూనియన్‌ను కోరింది. స్టేట్ టీవీలో పుతిన్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌లో రష్యన్ మాట్లాడే ప్రజలను రక్షించడానికే తాము ప్రజాభిప్రాయ సేకరణ చేసినట్లు చెప్పారు.



## భారత్ కు ఇష్టమైన స్నేహితుడు షింజో అబే

### జపాన్ మాజీ ప్రధానికి ప్రధాని మోదీ నివాళి

టోక్యో: జపాన్ మాజీ ప్రధాని షింజో అబే అంత్యక్రియలకు హాజరయ్యేందుకు భారత ప్రధాని మోడీ మంగళవారం తెల్లవారుజామున టోక్యో చేరుకున్నారు. జపాన్ విదేశాంగ విధానాన్ని పునర్నిర్మించిన అబే భౌతిక కాయం వద్ద పుష్పగుచ్ఛాన్ని ఉంచిన మోడీ పలువురు అంతర్జాతీయ నేతలతో కలిసి నివాళులర్పించారు. షింజో అబే "ఒక గొప్ప నాయకుడు, అద్భుతమైన వ్యక్తి, భారతదేశం-జపాన్ స్నేహాన్ని విశ్వసించిన వ్యక్తి" అని టోక్యోలో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. అబే అంత్యక్రియలకు 20 కి పైగా దేశాధినేతలు, 100 దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఉదయాన్నే టోక్యో చేరుకున్న మోడీ భారతదేశంతో సంబంధాల్లో భాగంగా క్వాంటం లీప్ కోసం సాహసోపేతమైన దృష్టిని ఏర్పరచడంతో సహా జపాన్ యొక్క విదేశాంగ విధానాన్ని పునర్నిర్మించిన అబే భారత్ కు ఇష్టమైన స్నేహితుడని కొనియాడారు.

"ఈ ఏడాది ప్రారంభంలో నేను టోక్యోలో పర్యటించా, మాజీ ప్రధాని అబే ప్రభుత్వ అంత్యక్రియలకు హాజరు కావాల్సి వస్తుందని అప్పుడు నేను ఊహించలేదు. అతను గొప్ప నాయకుడు, అద్భుతమైన వ్యక్తి భారతదేశం-జపాన్ స్నేహాన్ని విశ్వసించే వ్యక్తి. లక్షలాది మంది హృదయాల్లో స్థానం పొందారు అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. అబేకు నివాళులర్పించిన ఫోటోను ట్విట్టర్ లో షేర్ చేశారు. అబే అంత్యక్రియలకు ప్రధాని మోదీతో పాటు 700 మందికి పైగా విదేశీ ప్రముఖులు హాజరయ్యారు. అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్, ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ ప్రెసిడెంట్ థామస్ బాచ్ కూడా అంత్యక్రియలకు హాజరైన వారిలో ఉన్నారు. అంత్యక్రియల వేదిక సమీపంలోని పార్క్‌లో తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు అబే భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. షింజో అబే జూలై 8న దక్షిణ జపాన్‌లో ప్రచార ప్రసంగం చేస్తూ కాల్పివేతకు గురయ్యారు.

# నార్డ్ స్ట్రీమ్ గ్యాస్ లీక్స్ రష్యా ఉగ్రదాడుల్లో భాగమే!

## ఉక్రెయిన్ సంచలన ఆరోపణలు

కైవ్: రష్యా, యూరప్‌లను కలిపే నార్డ్ స్ట్రీమ్ పైప్‌లైన్‌లపై గ్యాస్ లీక్‌లు మాస్కో జరిపిన ఉగ్రవాద దాడి అయి ఉండవచ్చునని ఉక్రెయిన్ మంగళవారం తెలిపింది. నార్డ్ స్ట్రీమ్ గ్యాస్‌లీక్‌పై క్రెమ్లిన్ మంగళవారం మాట్లాడుతూ గ్యాస్ లీక్‌ల గురించి చాలా ఆందోళన చెందుతున్నాం... ఇది విధ్వంసక చర్య కాదని చెప్పలేమని పేర్కొన్న కొద్దిసేపటికే ఉక్రెయిన్ రష్యాపై విరుచుకుపడింది. "నార్డ్ స్ట్రీమ్ 1 నుండి పెద్ద ఎత్తున 'గ్యాస్ లీక్' రష్యా ప్లాన్ చేసిన ఉగ్రవాద దాడి, ఈయుపై దురాక్రమణ చర్య తప్ప మరేమీ కాదు" అని కైవ్ అధ్యక్ష సలహాదారు మిఖైలో పోడోల్యాక్ ట్విట్టర్‌లో తెలిపారు. "ఐరోపాలో ఆర్థిక పరిస్థితిని అస్థిరపరచడానికి, శీతాకాలానికి ముందు భయాందోళనలకు రష్యా ప్రయత్నిస్తోందని పోడోల్యాక్ ఆరోపించారు.

బాల్టిక్ సముద్రంలోని నార్డ్ స్ట్రీమ్ 1 పైప్‌లైన్‌లో ఒకటి డెన్మార్క్ ఎకనామిక్ జోన్‌లో, మరొకటి స్వీడన్‌లో రెండు లీకేజీలు గుర్తించినట్లు స్కాండినేవియన్ మంగళవారం తెలిపారు. గ్యాస్ లీక్‌లను కనుగొనే ముందు నీటి అడుగున రెండు పేలుళ్లు నమోదయ్యాయని స్వీడిష్ సీస్మోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ ఎ ఎఫ్ పికి తెలిపింది.



# ఎన్నికల్లో బూత్ కన్వీనర్‌ల పాత్ర కీలకం

● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్



ఉదయగిరి: చంద్రబాబు నాయుడు ప్రతిజ్ఞను నెరవేర్చడమే లక్ష్యంగా టిడిపి శ్రేణులు ఎన్నికలకు సంసిద్ధం కావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం జడదేవి గ్రామంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొల్లినేని రామారావు అధ్యక్షతన జరిగిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు, బాదుడే - బాదుడు, ఓటర్‌లిస్ట్ వెరిఫికేషన్, పట్టభద్రుల ఎన్నికలు, బూత్ కన్వీనర్లు, యూనిట్ క్లస్టర్ ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. అనంతరం బీద రవిచంద్రయాదవ్ మాట్లాడుతూ... ఉదయగిరి రాజకీయ చైతన్యం గల నియోజకవర్గమని, ఇక్కడి టిడిపి శ్రేణులు చురుకైనవారని పేర్కొన్నారు. గతంతో పోల్చితే నేడు పూర్తి భిన్నమైన పరిస్థితులు ఉదయగిరిలో ఉన్నాయి. ఎన్నికల పట్ల ఏ మాత్రం ఏమరుపాటు వహించకుండా అందరూ సమిష్టిగా పోరాటం చేసి విజయం సాధించాలని సూచించారు. పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

● కమలాపురంలో టీడీపీ నేతల బాదుడే బాదుడు



కమలాపురం: మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పుత్తా నరసింహారెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు యర్రగుడిపాడు పంచాయతీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మేరకు ప్రభుత్వ విధానాలు ఎండగడుతూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, నిత్యావసరల ధరల, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువులు ఇలా అన్నింటా బాదుడే బాదుడుతో ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, మండల కన్వీనర్ రాఘవరెడ్డి, మండల ఉపాధ్యక్షులు వై.పి పుల్లారెడ్డి, మండల అధికార ప్రతినిధి సుధాకర్‌రెడ్డి, వెన్నపూస చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు బిసి కృష్ణయ్య, హరి, విబరాపురం రాఘవరెడ్డి, వైపి పుల్లారెడ్డి, పరంధామరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, చిన్న చెప్పలి రామ్మోహన్‌రెడ్డి, గుజ్జుల నారాయణ యాదవ్, చెన్న కృష్ణారెడ్డి, వీరాంజనేయులు, రామునిరెడ్డి, ఐటీడీపి నరసింహ, ఆర్ అండ్ బి రమణ, మైనార్టీ నాయకులు హైదర్, అనీఫ్ ఖాన్, రఘు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్యావసరల ధరలు వెంటనే తగ్గించాలి : జీవీ



వినుకొండ: పెరిగిన విద్యుత్ ఛార్జీలు, నిత్యావసరల ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జీవీ ఆంజనేయులు బాదుడే బాదుడు నిరసన కార్యక్రమం నిర్వహించారు. వినుకొండ మండలంలోని అందుగుల కొత్తపాలెం గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజా వ్యతిరేక పాలనపై రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని పలువురితో మాట్లాడి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవీ వ్యామోహం లేకపోతే లక్ష్మీపార్వతి రాజీనామా చేయాలి

● డిమాండ్ చేసిన చిలకలూరిపేట తెలుగు మహిళల డిమాండ్



చిలకలూరిపేట: ఎన్టీఆర్ సతీమణి అని చెప్పుకుంటున్న లక్ష్మీపార్వతికి పదవీపై వ్యామోహం లేకపోతే తన పదవీకి ఎందుకు రాజీనామా చేయడం లేదని టీడీపీ తెలుగు మహిళలు నిలదీశారు. హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పు తాను సహకరించానని చెప్పడం సిగ్గుచేటు కాదా? అని ప్రశ్నించారు. చిలకలూరిపేటలో నిర్వహించిన సమావేశంలో తెలుగు మహిళలు మాట్లాడుతూ... చంద్రబాబును తిట్టడం కోసం మాత్రమే ప్యాకేజీ తీసుకొని మీడియా ముందుకు వచ్చే వీరగంధం లక్ష్మీపార్వతి సిగ్గుంటే తన పదవీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లక్ష్మీపార్వతి లాంటి నేతలు ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఎన్టీఆర్ పతనానికి కారణమైన లక్ష్మీపార్వతి నేడు డబ్బు కోసం జగన్ పంచన చేరి టీడీపీపై చంద్రబాబుపై నిందలు వేడయం దారుణమన్నారు. నాడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీని కాపాడుకోవడం కోసమే చంద్రబాబు అధికారం చేపట్టాల్సి వచ్చిందని, అదే లక్ష్మీపార్వతీని పార్టీ అధ్యక్షురాలిని చేసి ఉంటే ఈపాటి పార్టీ చరిత్ర ఎప్పుడో చరిగిపోయేదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామని తెలుగు మహిళలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అమరా రమాదేవి, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు కూనల ప్రమీల (22 వ వార్డు), రాయని హరిత (36 వ వార్డు), జంగా సుజాత (38వ వార్డు), టౌన్ మహిళా అధ్యక్షురాలు అద్దంకి అనిత భాయి, టౌన్ మహిళా ప్రధాన కార్యదర్శి రాయి పద్మ, పార్టీ నాయకురాలు రేష్మా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి కంటే నియోజకవర్గానికి నీళ్లు ఇవ్వడమే లక్ష్యంగా భావించిన వ్యక్తి జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా గండేపల్లి సెప్టెంబర్ 27: జడ్ రాగంపేటలోని పరిణయ ఫంక్షన్ హాల్లో మండల టిడిపి అధ్యక్షుడు పోతుల మోహన్‌రావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ గండేపల్లి మండల ప్రమాణస్వీకారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ. 1994లో మా అన్న దేవినేని వెంకటరమణ, జ్యోతుల నెహ్రూ అన్న శాసనసభ్యులుగా గెలుపొందిన దగ్గర నుండి నియోజకవర్గ అభివృద్ధి కోసమే పని చేశారని తనకు మంత్రి పదవులు కన్నా చాగలనాడు పుష్కర, పురుషోత్తపట్నం, మల్లవరం వంటి ఎత్తిపోతల పథకాలు సాధించి నియోజవర్గానికి గోదావరి నీళ్లు తీసుకువచ్చారన్నారు. జ్యోతుల నెహ్రూ లాంటి వ్యక్తిని గెలిపించుకుంటే ఈరోజు అసెంబ్లీలో జగన్మోహన్ రెడ్డిని గడగల్లాడించేవాడని అటువంటి వ్యక్తిని రానున్న ఎన్నికల్లో ఘనమైన విజయం అందించాలని ఆయన కోరారు. జగన్మోహన్ రెడ్డి ఇసుక మద్యం, భూకబ్జాలు వంటి అనేక అక్రమాలు చేస్తూ తాడేపల్లి ప్యాలస్‌కు బెంగళూరు వైట్ హౌస్‌కు, లోటస్ పాండ్‌కు డబ్బులు తరలిస్తున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. జ్యోతుల నెహ్రూ లాంటి వ్యక్తి వల్లే మళ్ళీ ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని స్థానిక ఎమ్మెల్యే చంటోడు వల్ల ఏ అభివృద్ధి చెందని ఆయన ఎద్దేవా చేశారు. జ్యోతుల నెహ్రూ, నవీన్ మాట్లాడుతూ పదవి బాధ్యతలు తీసుకున్న వారందరూ కూడా పదవిని అలంకారంగా కాకుండా పోరాటం చేసి ప్రతి ఒక్కరూ చిన్నచిన్న విభేదాలు మరిచి కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని విజయతీరాలకు చేర్చాలని అన్నారు.

## మంత్రి ధర్మాన వ్యూహాలేంటో మాకు తెలుసు : గుండ అప్పల సూర్యనారాయణ



శ్రీకాకుళం: రెవెన్యూ మంత్రి ధర్మాన వ్యూహాల గురించి ఆ వ్యూహాలకు అనుగుణంగా మాట్లాడే తీరు జిల్లా ప్రజలకే కాకుండా రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ వ్యాఖ్యానించారు. ప్రజల జ్ఞాపకశక్తి ఎక్కువకాలం ఉండదనే భావన గతంలో ఉండేదని, అది ప్రస్తుతం వర్తించదన్నారు. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, సోషల్ మీడియా మూలంగా గత వాస్తవ పరిస్థితులు జ్ఞప్తికి వస్తున్నాయన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన ప్రభుత్వం వాటిని విస్మరిస్తూ ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి చేస్తున్నారని అన్నారు. సంక్షేమ రాజ్యంలో ఉన్నామని ఏ పార్టీ అధికారంలో ఉన్నా పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించవలసిన అవసరం ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటిపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం బాధ్యత మరిచి ప్రవర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కుందువాని పేట మాజీ సర్పంచ్ సూరడా అప్పన్న, సీహెచ్ దాన్నయ్య, ఎమ్ లక్ష్మణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

● ప్రత్తిపాడులో టీడీపీ శ్రేణుల రిలేనిరాహార దీక్ష



కాకినాడ: ఆరోగ్య యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రత్తిపాడులోని టీడీపీ శ్రేణులు రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. ఎన్టీఆర్ పేరు వర్సిటీకి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ తెలుగురైతు అధికార ప్రతినిధి బొల్లు కొండబాబు, కాకినాడ పార్లమెంట్ వాణిజ్య విభాగం కార్యదర్శి ఇందన ఏసుబాబు, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి పల్లా గోపి, రాష్ట్ర బి. సి కమిటీ అధికార ప్రతినిధి మదినే దొరబాబు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి రోమాల అప్పలరాజు, నియోజకవర్గ సీబీఎన్ ఆర్మీ అధ్యక్షులు యాళ్ల జగదీష్, సర్పంచ్‌లు తటవర్తి సుబ్బారావు, వనపర్తి నాగేశ్వరావు, మంతిన శ్రీనివాస్, మరియు టీడీపీ సీనియర్ నాయకులు మూర ప్రసాద్, ఇళ్ల అప్పారావు, సుంకర రాజా, సుంకర సోమరాజు, కొప్పన రాజబాబు, శెట్టి అధికారి, మిరియాల శ్రీను, అడ్డాల త్రిమూర్తులు, కురందాసు అప్పలరాజు, శెట్టి వెంకన్నబాబు, మహీంద్రాడ హరిబాబు, వెలుగుల కొండలరావు, అప్పారావు, తాతాజీ, పోల్నాటి శ్రీనివాస్, త్రిమూర్తులు, కామేశ్వరరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జనంపై మోగుతున్న ధరల బాదుడు

● అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారు : గౌరు చరితరెడ్డి



పాణ్యం: వైసీపీ పాలనలో జనంపై ధరల బాదుడు మోగుతోందని, జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారని పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాణ్యం మండలం తమ్మరాజు పల్లె గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నిత్యావసర ధరల నుంచి పెట్రోలు, గ్యాస్, డీజిల్, సిమెంట్, ఇసుక, కూరగాయల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీల మోతతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది యువత ఉపాధి అవకాశాల కోసం ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రగతి సాధ్యపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధరల మోత, మోయలేని భారాలు తప్ప అభివృద్ధి శూన్యం

● మార్కాపురంలో కందుల నారాయణరెడ్డి పర్యటన



మార్కాపురం: జగన్‌రెడ్డి పాలనలో ప్రతి వర్గం అన్ని విధాలుగా నష్టపోయిందని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మార్కాపురంలో నిర్వహించిన నమస్తే మార్కాపురం కార్యక్రమంలో భాగంగా 21వ వార్డులో ఆయన పర్యటించారు. అనంతరం వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో భారాలు, ధల మోత తప్ప అభివృద్ధి శూన్యమని ఆయన వ్యాఖ్యానించారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మార్కాపురం పట్టణ అధ్యక్షులు డా॥ షేక్ మౌలాలి, మాజీ కౌన్సెలర్స్ సయ్యద్ గఫార్, మర్రి కొండలు, బొంతల పుల్లారావు, చిలకపాటి చెన్నయ్య, జిల్లా తెలుగు యువత దొడ్డా రవి కుమార్, రాష్ట్ర సగర ఉప్పర సాధికార కమిటీ సభ్యులు మట్టం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, పట్టణ మైనారిటీ నాయకులు ఖాన్‌భాయ్, తెలుగుదేశం నాయకులు దాసరి కోటేశ్వరరావు, ఇండ్ల రవికుమార్, పాణ్యం రాంబాబు, అంజన్ సింగ్, తెలుగు మహిళలు పోరుమామిళ్ల విజయలక్ష్మి, చెన్నాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులు దృష్టి పెట్టాలి

● ఉదయగిరిలో బొల్లినేని రామారావు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం



ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొల్లినేని రామారావు సూచించారు. మంగళవారం ఉదయగిరి మండల కేంద్రంలోని చెంచలబాబు అతిథిగృహం నందు నిర్వహించిన పార్టీ సమీక్షా సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పాల్గొన్నారు. అనంతరం నేతలు మాట్లాడుతూ... గతం కన్నా సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధికంగా సభ్యత నమోదు చేయించాలని కోరారు. ప్రతి గ్రామం నుంచి ఇద్దరు ముగ్గురు ప్రముఖులు ముందుకు వచ్చే ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పార్టీ చేపట్టిన బాదుడే బాదుడు, గౌరవ సభలను కూడా ప్రతి గ్రామంలోనూ కూడా విడిగా నిర్వహించాలని సూచించారు. జగన్‌రెడ్డి పాలనపై ప్రజల్లో చర్చ జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజా వ్యతిరేక పాలన పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించాలని కోరారు. మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి సాధించింది శూన్యమని, దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా జగన్ పరిపాలన సాగుతోందన్నారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చెంచల బాబు యాదవ్, బయన్న ప్రభాకర్ రాజు, దంతులూరి వెంకటేశ్వర్లు, రవీంద్రబాబు, సుబ్బారావు, వేములసెట్టి వెంకటేశ్వర్లు, జ్యోతి, షేక్ రియాజ్, జాషువా, రాజా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గ్రావెల్ తవ్వకాలపై విచారణ జరపాలి

● అధికారులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి వినతి




రాజమహేంద్రవరం: ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ త్వాకాలపై తక్షణమే విచారణ జరపాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెం.123 -1ఏ1లో ఎ.4.34.సెంట్లలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై విచారణ జరపాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. డీడీఎడీ మైన్స్ వారికి పంపించిన లేఖపై సైతం విచారణ జరిపించాలని మైన్స్ ఏడీకి వినతిపత్రం అందజేశారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తాం

● శింగనమల మండలంలో అన్న క్యాంటీన్ ప్రారంభం



శింగనమల: పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను అడ్డుకోవడం, వాటిని ధ్వం సం చేయడం వైసీపీకి తగదని టీడీపీ నేతలు హెచ్చరించారు. ఇటీవల వైసీపీ మూకలు అన్నా క్యాంటీన్ల కూల్చివేతకు నిరసనగా శింగనమల మండల టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. శింగనమల ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లో దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారు. అనంతరం పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... పేదలకు అన్నం పెట్టే క్యాంటీన్లను సైతం ధ్వంసం చేస్తుండడం ఇందుకు నిదర్శనమన్నారు. క్యాంటీన్‌ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పేదల కడుపు నింపాలన్న సదుద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారన్నారు. అది జీర్ణించుకోలేని వైసీపీ పాలకులు అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లను మూసివేయించారన్నారు. టీడీపీ సొంత ఖర్చులతో మళ్లీ అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తుంటే వైసీపీ శ్రే ణులు ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ మాసూల్ చంద్రమోహన్, శింగనమల పెద్ద నాగముని, బీసీ సెల్ కార్యనిర్వ కార్యదర్శి కోయగూర పెద్దన్న, శింగనమల గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి వెంకటనారాయణ, మాజీ ఎంపీటీసీ చెనరాయుడు, దేగల శ్రీనివాసులు, దండు విజయ్ కుమార్, సర్పంచులు రాజు రమేష్, నిట్టూరు శివాజీ తరిమెల చిరంజీవి, భగవాన్‌రావు, చాంద్‌బాషా, మట్లగుంది సురేంద్ర, తరిమెల చిరంజీవి, సుంకన్న ఫకృద్దీన్, దుబ్బ భాషా, జడేజా ముంతా వెంకటేష్, దేగల శివయ్య, జి మల్లికార్జున, లక్ష్మన్న, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాల్ వీరనారాయణ, ముండి పోగుల ఎర్రి స్వామి, దుబ్బ నల్లప్ప బాల్ రెడ్డి, బీసీ సెల్ నాయకులు నారాయణస్వామి, బండి గోపాల్ వెంకట్ నారాయణ, శ్రీనివాసులు, దేవేంద్ర లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ నాయక్, సుదర్శనాయక్, చంద్ర నాయక్, మట్లగుంది పుల్లయ్య, రమేష్, ఆదినారాయణ, బండమీద పల్లి ఆది చెన్రాయుడు, శివపురం నగేష్ , సుధాకర్, అంజి రవి, మాబు, రఫీహరి, గ్రామ కమిటీ అధ్యక్షులు బాల్రెడ్డి, చిట్టి, రాచేపల్లి రవీంద్రనాథ్ రెడ్డి, విజయేంద్ర తేజ, నవీన్, నరేష్, పేపర్ నల్లప్ప, వడ్డే సుంకన్న, దివాకర్, జయ, హేమంత్, సునీల్, హేమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



పెనమలూరు: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పెనమలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బోడెప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేకాటరాజా... దొంగబంగారం చరిత్ర నీది!

● ఎన్టీఆర్ ను విమర్శించే స్థాయి నీదికాదు

● ఎన్టీఆర్ తో వైఎస్సార్ కు పోలిక పెడతావా?

● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్



కాకినాడ: మంత్రి దాడిశెట్టిరాజా తునిలో తుమ్మితే ఊడిపోయే ముక్కులాంటివాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్ దుయ్యబట్టారు. ఎన్టీఆర్ పై దాడిశెట్టి రాజా అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో సాగర్ స్పందిస్తూ 2009లో పిఆర్ పిలో పుట్టి 2014లో వైసిపిలో తేలిన సొల్లు మంత్రి దాడిశెట్టి అని తూర్పారబట్టారు. ఎన్టీఆర్ కు, వైఎస్సార్ కు ఏవిధంగా పోలిక పెడతారు? ఇటువంటి మాటలు మాట్లాడటానికి మతి ఉండాలన్నారు. తునిలో దొంగ బంగారం, పేకాట రాజా అని ఎవరిని అడిగినా దాడిశెట్టి చరిత్ర చెబుతారు. నువ్వా మేరు పర్వతం లాంటి ఎన్టీఆర్ ను విమర్శించేది? ఎన్టీఆర్ పై విమర్శలు చేసేముందు ఆయన రాజకీయాల్లోకి వచ్చి సాధించిన రికార్డులను ఒకసారి పరిశీలించుకోవాలి. దివంగత మాజీముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి పై పదవీకాంక్షతో రాళ్లు వేయించిన చరిత్ర వైఎస్ ది. పాతికేళ్లు డిల్లీ చుట్టూ తిరిగి చివరకు 2004లో వైఎస్ సిఎం అయ్యారు. తెలుగుప్రజల ఆత్మగౌరవ నినాదంతో తెలుగుదేశాన్ని ఏర్పాటుచేసి కాంగ్రెస్ ను ఢీకొట్టి తొమ్మిదినెలల్లో అధికారపగ్గాలు చేపట్టిన ధీరుడు ఎన్టీఆర్... రాజకీయాల్లోగానీ, సినిమారంగంలో గానీ వన్ అండ్ ఓన్లీ హీరో ఎన్టీఆర్... రాజశేఖర్ రెడ్డి ఏ స్థాయిలోనూ ఎన్టీఆర్ కు సరితూగలేడని మోకా ఆనంద్ సాగర్ పేర్కొన్నారు.

# బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలు నిరాధారం

● ఆరోపణలు చేయడం మానుకోవాలి : జీవీ ఆంజనేయులు



పల్నాడు: వినుకొండ వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తనపై అసత్య ఆరోపణలు చేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండను త్వవి ఎలుకను పట్టినట్లుగా బొల్లా వ్యవహార శైలీ ఉందని మండిపడ్డారు. గొల్లపల్లి మండలం అయ్యన్నపాలెం భూములలో 120 ఎకరాలు తాను అమ్ముకున్నట్లుగా వైసీపీ ఎమ్మెల్యే నిరాధార ఆరోపణలు చేయడం తగదన్నారు. సదరు భూములు ఏ ప్రభుత్వంలో పేదలకు కేటాయించారో కూడా ఆయనకు తెలియకపోవడం బాధాకరమన్నారు. 2011లో తల్లి కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉన్నప్పుడు పంపిణీ చేసిందనే విషయం తెలియదా? అని నిలదీశారు. నాడు తల్లి కాంగ్రెస్ ఉన్నవాళ్లు ఇప్పుడు మీ పార్టీలో ఉన్నవారంతా ఒక అసైన్మెంట్ కమిటీగా ఏర్పడి అర్హులైన పేదలకు పంపిణీ చేశామని చెప్పారు. అర్హులకు పట్టాలి ఇవ్వమని ఆ భూమిలో సాగు చేసుకుంటున్నా రైతులకు న్యాయం చేయాలని పట్టాలు పంపిణీ చేసిన మాట వాస్తవమేనని అన్నారు. ఆ తర్వాత క్రయ విక్రయాల గురించి తనకు తెలియదని జీవీ వివరించారు.

# ఎన్టీఆర్ పేరు మార్పుపై ప్రభుత్వ జీవో కాపీల దగ్ధం



విజయవాడ: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును నిరసిస్తూ విజయవాడ తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనికి వినతిపత్రం అందజేందుకు ప్రయత్నించిన టీడీపీ నేతల్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు ఆగ్రహించి రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని ఖండిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలను దగ్ధం చేశారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోట్ల విజయభాస్కర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం

● కర్నూలులో నివాళులర్పించిన పార్టీ ముఖ్య నేతలు

కర్నూలు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్రదాత దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి అని కర్నూలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. మంగళవారం కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన ఘాట్‌ను సందర్శించి నివాళులర్పించారు. గ్రామాల్లో పల్లె పల్లెకు తాగు నీరు సాగునీరు,రోడ్లు,గృహాలు ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు భూమిహక్కు పత్రాలు అందజేసిన గొప్ప వ్యక్తి కోట్ల విజయభాస్కర్ రెడ్డి అని మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. విజయ భాస్కర్‌రెడ్డి చేసిన సేవలు అమోఘమని రాబోయే తరలకు ఆయన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ ఆకెపోగు ప్రభాకర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదవాడి కడుపు నింపడం పాపమా? గొల్లపల్లి సూర్యారావు

● మామిడికుదురులో అన్న క్యాంటీన్ ఏర్పాటు



రాజోలు: అన్న క్యాంటీన్‌తో పేదవాళ్లకు కడుపు నింపడం పాపం అంటారా అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ప్రభుత్వాన్ని నిలదీశారు. మంగళవారం మామిడికుదురులో సూర్యారావు ఆధ్వర్యంలో రాజోలు నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు ఈలి శ్రీనివాసరావు సహకారంతో ఒక్కరోజు అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజోలు నియోజకవర్గ పరిశీలకులు చిటికిన రామ్మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో అనేకమంది పేద వాళ్ళు రెండు పూటలా కడుపునిండా భోజనం లేని పరిస్థితిలో ఉన్నారని, పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా నాటి ప్రభుత్వం వాడవాడల అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉన్న క్యాంటీన్లు తొలగించి పేదల కడుపు కొడుతూ క్యాంటీన్లు రద్దు చేయడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్ వల్ల ఉపయోగం లేదని వైస్సార్సీపీ మంత్రులు మాట్లాడటం దురదృష్టకరమని, అన్న క్యాంటీన్‌లు రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి ప్రారంభించి పేదల ఆకలి తీర్చాలని సూర్యారావు డిమాండ్ చేశారు. నియోజకవర్గ పరిశీలకులు చిటికిన రామ్మోహనరావు మాట్లాడుతూ... అన్న క్యాంటీలను మూసివేయడం దుర్మార్గమని, పేద ప్రజల జీవితాలపై అవగాహన లేకపోవటమే ఈ దుర్మార్గపు నిర్ణయానికి కారణమన్నారు. జగన్‌రెడ్డి దురుద్దేశంతోనే అన్న క్యాంటీన్లు రద్దు చేశారని, టీడీపీ అధికారంలోకి వచ్చాక అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ నామన రాంబాబు, మాజీ జడ్పీటీసీ మద్దాల పెద్దకాపు, రాష్ట్ర వాణిద్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి బోనం బాబు, సూద బాబ్జి, చుట్టుగుళ్ల కిషోర్, మండల పార్టీ అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్సులు వర్దినేని బాబ్జి, చాగంటి స్వామి, మద్దాల నాగబాబు, చుట్టుగుళ్ల దుర్గావతి, ఉండ్రు శేషారత్నం, గ్రామశేఖ కంచి విశ్వనాథం, ఇంటి గణపతి, వాసంశెట్టి శంకర్రావు, అప్పారి వెంకటేశ్వరావు, నామన శ్రీను, పితాని సూరిబాబు, సుందరనీడి రాజేష్ కుమార్, నామన వెంకటేశ్వరావు, బొంతు మణి, కొల్లాబత్తుల వెంకటరమణ, గుడాల విశ్వనాథం, మార్లపూడి దొరబాబు, విత్తనాల జానకిరామ్,రుద్ర రాజు బంగార్రాజు, కంచి అప్పారావు, కంచి దామోదర ప్రతాప్, పెచ్చెట్టి భాస్కరావు, ఉండ్రు శ్రీరామారావు, ఇంటి బాలాజి, నామన రాధాకృష్ణ, కవిటిక బాలకృష్ణ, కంచి రమణ, నైనాల సత్యనారాయణ, పిల్లి బాల, కుంపట్ల బాబ్జి, మానేపల్లి రామకృష్ణ, యాలంగి శ్రీనివాస్, కదలి కృష్ణమోహన్, మామిడిశెట్టి రామకృష్ణ, కదలి అచ్చియ్య, కదలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేతిరెడ్డి, డీఎస్పీల ప్రోద్బలంతోనే రౌడీ మూకల దాడి

● తాడిపత్రిలో ఆందోళన నిర్వహించిన టీడీపీ శ్రేణులు



తాడిపత్రి: తాడిపత్రి వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, డీఎస్పీ వీఎన్‌కే చైతన్యల ప్రోద్బలంతోనే టీడీపీ కౌన్సిలర్లుపై రౌడి మూకలు దాడులకు పాల్పడ్డారని మున్సిపల్ ఛైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులకు నిరసనగా పట్టణంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు శాంతియుతంగా ర్యాలీ చేపట్టారు. అనంతరం పెద్దఎత్తున శ్రేణులతో కలిసి స్థానిక మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. పోలీసుల తీరును నిరసిస్తూ స్టేషన్ ముందు మున్సిపల్ చైర్‌పర్సన్ బైఠాయించి నిరసన చేపట్టారు. సేవ్ తాడిపత్రి... డీఎస్పీ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టీడీపీ శ్రేణుల ఆందోళన నేపథ్యంలో తాడిపత్రి పోలీస్ స్టేషన్ వద్ద కొద్దిసేపు హైటెన్షన్ వాతావరణం నెలకొంది.

# ఎన్టీఆర్ పేరు మార్పుపై ఆత్మకూరులో రిలే నిరాహార దీక్షలు



శ్రీశైలం: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును నిరసిస్తూ శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరులోని పార్టీ శ్రేణులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ జీవోను దగ్ధం చేశారు. అభివృద్ధి చేయడం చేతగాక ప్రాంతాల మధ్య, వ్యక్తుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి జగన్‌రెడ్డి పబ్బం గడుపుతున్నారని అన్నారు. ఎన్టీ రామారావు పాలనలో హెల్త్ యూనివర్శిటీ స్థాపిస్తే, చంద్రబాబు నాయుడు ఆ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టారన్నారు. కాని అధికారంలోకి వచ్చిన జగన్ హెల్త్ యూనివర్శిటికి పేరు మార్చి, వైద్య విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయనున్నారన్నారని ఆరోపించారు. అసెంబ్లీలో పచ్చి అబద్దాలు మాట్లాడిన సీఎం జగన్ ఇప్పటికైనా బుద్ధితెచ్చుకో లేందంటే ప్రజలే నిన్ను శాశ్వతంగా అసెంబ్లీకి దూరం చేస్తారని బుడ్డ రాజశేఖర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ పాలన పట్ల ప్రజలు విసుగుచెందారు



రాయచోటి: మూడున్నర సంవత్సర వైసీపీ పాలనలో నిత్యావసర ధరల భారం భారీగా పెరిగిందని, అధిక రేట్లతో ప్రజలు విసుకు చెందారని మాజీ ఎమ్మెల్యే, రాయచోటి నియోజవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ రెడ్డెప్పగారి రమేష్ కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రామాపురం మండలం సూరకవాండ్లపల్లె, హరిజనవాడ, దూదేకలపల్లె, నడిగడ్డపల్లె, కుమ్మరపల్లెలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రభుత్వానికి జగన్ ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. టీడీపీ ఇచ్చిన సంక్షేమాన్ని సైతం జగన్‌రెడ్డి రద్దు చేశాడని, రంజాన్ తోఫా, దుల్హన్‌పథకం, సంక్రాంతి, క్రిస్మస్ కానుకలు రద్దు చేయడం దుర్మార్గమన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచేస్తున్న ప్రభుత్వం... అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేసిందన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన... వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి జగన్ చారిత్రక తప్పిదం చేశారని, ప్రభుత్వ నిరంకుశంగా పాలనను ఇది నిదర్శనమన్నారు. కొత్తవాటిని నిర్మించడం చేతగానీ ప్రభుత్వానికి ఎప్పుడో ఏర్పాటు చేసిన యూనివర్సిటీలకు తన తండ్రి పేరు పెట్టడం భావ్యం కాదన్నారు.

### టీడీపీలో చేరిన పలువురు

వైసీపీ పాలన నచ్చక అనేక మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు నేడు ఆ పార్టీని వదిలి టీడీపీలో చేరుతున్నారని రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కుమ్మరపల్లె పంచాయతీ నడిగడ్డపల్లికు చెందిన ధర్మారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, నాగభూషన్‌రెడ్డి, యోగంజులురెడ్డిలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజారెడ్డి, శశిధర్‌రెడ్డి, నాగబసిరెడ్డి, నాగేంద్ర, రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

- శావల దేవదత్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



తిరువూరు: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తిరువూరులో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. తిరువూరు టౌన్ బోసుబొమ్మ సెంటర్ నందు ఏర్పాటు చేసిన ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ పాల్గొన్నారు. ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గమని, పేరు మార్చుతూ ఇచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షులు పిట్టా చైతన్య, పార్లమెంట్ తెలుగుయువత అధికార ప్రతినిధి కవులూరి చంద్రమౌళి(రాజ), మాదల హరిచరణ్, పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, మానుకొండ రామకృష్ణ, వైట్ల ప్రసాద్, చిల్లపల్లి బసవయ్య, గొర్రెపాటి నరేష్, అబ్బాస్, మారేపల్లి వంశీ, బోల్లేపోగు శ్యామ్, సుగ్గల శ్రీకాంత్, బొలగాని గోపి, మరీదు వెంకటేశ్వరరావు, నూతక్కి తేజ, గోదా కేశవ, దావులూరి నరేంద్ర, దిరిపురపు కిషోర్, పగుట్ల రాంబాబు, పట్టణ అధ్యక్షులు బొమ్మసాని ఉమామహేష్, చెరుకూరి రాజేశ్వరరావు, యనమద్ది పుల్లయ్య చౌదరి, ఉదారాపు మార్కండేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రైతులకు నూజివీడు టీడీపీ శ్రేణుల సంఘీభావం



ఏలూరు: అమరావతి రైతుల మహా పాదయాత్రకు సోమవారం నూజివీడు టీడీపీ శ్రేణులు సంఘీభావం తెలిపారు. మంగళవారం ఏలూరు మాజీ ఎంపీ మాగంటిబాబు సమక్షంలో అమరావతి రైతులను కలిసిన వారు 1200 కేజీల కూరగాయలు, 300 కేజీల బియ్యం, 10 పెరుగు బకెట్లు, 28,000 రూపాయలు అమరావతి రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, ముసునూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కందుల పిచ్చయ్య, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యనమదల సత్యనారాయణ, నామ సత్యనారాయణ, అక్కిరెడ్డిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు బర్మా శ్రీనివాసరావు, సర్పంచ్ పులి బల్ల సత్యనారాయణ, అన్నే సురేష్, రంగు ఆంజనేయులు, అరుమళ్ళ వెంకటేశ్వరరావు, శోభనాద్రి, బుజ్జి, పర్వతనేని సాయి కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి : అయితాబత్తుల ఆనందరావు



అమలాపురం: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ అమలాపురంలో టీడీపీ శ్రేణులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. అమలాపురం తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గమైన చర్య అని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో వర్సిటీకి తిరిగి ఎన్టీఆర్ పేరు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, అమలాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల వినాయకరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రి రామస్వామి, రాష్ట్ర బిసి ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర సోషల్ మీడియా మహిళా కోఆర్డినేటర్ మాకినీడి పూర్ణిమ, ముద్దాల అను రాజేశ్వరి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి వాసు రాజు, రాష్ట్ర ఎస్సీ కార్యదర్శి బత్తుల ప్రసాద్, అమలాపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, పార్లమెంట్ టీఎన్‌టీయూసీ అధ్యక్షులు కుసుమ సూర్య మోహనరావు, నియోజకవర్గం టీఎన్‌టీయూసీ అధ్యక్షులు వలవల శివరావు, పట్టణ మహిళా అధ్యక్షులు గెల్లా కుమారి, పట్టణ మహిళా నాయకురాలు పేరూరి విజయలక్ష్మి, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నల్లా మల్లిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు శెట్టిబత్తుల దిన్నాబాబు, మున్సిపల్ టీడీపీ కౌన్సిలర్ల బొర్రా వెంకటేశ్వరరావు, అబ్బిరెడ్డి చంటి, మాజీ కౌన్సిలర్ల జంగా అబ్బయి వెంకన్న, ఆశెట్టి ఆదిబాబు, దున్నాల దుర్గా, అంకం సత్యనారాయణ, వెలిగట్ల లక్ష్మణ్ రావు, మాజీ కోఆప్షన్ నెల్లి రిప్పన్, పట్టణ ఎస్సీ అధ్యక్షులు కుంచే వెంకన్న బాబు, పట్టణ ఐటీడీపి అధ్యక్షులు శ్రీను గంధం, సమనస సర్పంచ్ పరమట శ్యాం, పేరూరి గ్రామ కమిటీ అధ్యక్షులు మంతా ఫణి, మండల అధ్యక్షులు మల్లుల పోలయ్య, మాజీ సర్పంచ్ బడుగు సత్యనారాయణ, మందా గెద్దాయ, రూరల్ ఎస్సీసెల్ అధ్యక్షులు నామాడి తారక్, నంబూరి రాజేష్, నల్లా ఏసుబాబు, కూరసా శ్రీరాములు, శ్రీవతి వెంకటేశ్వరరావు, యాళ్ల గంగాధర రామారావు(బాబ్జి), వంట్టెదు బాబు, కాత లక్ష్మణ్ రావు, తిక్కిరెడ్డి త్రినాధ్, నల్లా సుబ్బారావు(చిన్నా), బోణం సత్తిబాబు, చింతలపూడి సత్తిబాబు, పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు, కాసిన జయనాధ్, కోప్పతి త్రిమూర్తులు, జయంతి సురేష్, వాసురెడ్డి ఈశ్వరరావు(ఈసు), మొగలి శ్రీను, అనుపోజు శ్రీను, బండి శ్రీను, దున్నాల దొరబాబు, కొట్టాజు వెంకట సుబ్బారావు, బూడితి రాజు, కర్నిడి రమేష్, కుంచెం రవి కుమార్ సరేళ్ళ అంబేద్కర్, ముత్తాబత్తుల రమణ, ఆవుపాటి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రంగులేసుకోవడం తప్ప ఏం సాధించారు?

**● జగన్‌పై ధ్వజమెత్తిన యరపతినేని శ్రీనివాసరావు**



పల్నాడు: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును మార్చుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకోలేదన్న ఆయన... నాయకులు చేసిన సేవలకు పేర్లు పెడతారని యూనివర్సిటీకి పేరు మార్చిన విషయంలో అన్ని రాజకీయ పార్టీలతో సహా ఆయన చెల్లి షర్మిల సైతం ఖండించారని అన్నారు. మంగళవారం పిడుగురాళ్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆనాడు అన్ని రాజకీయ పార్టీలు అమరావతి రాజధాని అసెంబ్లీ సాక్షిగా ఆమోదించాయని, వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి రాజధానిగా వ్యతిరేకించడం దారుణమన్నారు. ఒక్క పరిశ్రమను కూడా రాష్ట్రానికి తీసుకురాలేని జగన్... గత ప్రభుత్వం కట్టిన బిల్డింగులకు రంగులు వేసుకోవడం తప్ప ఏం చేయలేదన్నారు. రైతుల పాదయాత్రకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం దారుణమని, రాజధానికి కులాల్ని అంట గట్టడం మంచి పద్ధతి కాదన్నారు. రాష్టంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు ప్రయత్నాలు చేయట్లేదని, ఇప్పటికే సుమారు తొమ్మిది లక్షల కోట్ల అప్పులు చేశారని ధ్వజమెత్తారు. గురజాలలో అక్రమ మైనింగ్ క్వారీ గుంతలలో ఎందరో చిన్నారులు చనిపోయారని, చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున సహాయం అందించడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. నియోజకవర్గంలో తరచూ అత్యాచార సంఘటనలు జరుగుతున్న పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వ భూములను అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకుని బ్యాంకు రుణాలు పొందారని తెలిపారు. రైతులు పంటలు నష్టపోతే పట్టించుకునే నాధుడే కరువయ్యారని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీస్తున్నారని యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు.

# జగన్ పాలనలో దంచుడే దంచుడు

**● అశోక్‌గజపతిరాజు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు**



విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడు.. దంచుడే దంచుడు అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని మాజీ కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు వ్యాఖ్యానించారు. విజయనగరంలోని 26వ డివిజన్‌లో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో భారీగా పెరిగిన ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు, చెత్త, ఇంటి పన్ను ఇలా ప్రతి కుటుంబం నుంచి రూ.లక్ష దోచుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో పాటు విద్యుత్ కోతలకు రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అన్ని రంగాలను నాశనం చేశారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో గిరజనలకు రక్షణ లేదు

**● జగన్‌రెడ్డి పాలనపై మండిపడ్డ దారు నాయక్**



పల్నాడు: వైసీపీ పాలనలో బలహీన వర్గాలపై రోజు రోజుకు హత్యలు పెరిగిపోతున్నాయని మాజీ ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం. దారు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలతో ఓట్లు వేసిన బడుగు బలహీన వర్గాలకు వైసీపీ నాలనలో కనీసం న్యాయం దక్కడం లేదన్నారు. పైగా నిత్యం బలహీన వర్గాలపై దాడులు, హత్యలతో రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఇదే పరిస్థితులు దాపరించాయని, పల్నాడు జిల్లాలో హత్యలు కాబడిన వారు బడుగులే ఉన్నారని అన్నారు. నకరికల్లు మండలం శివాపురం తండాకు చెందిన ఒక గిరిజన మహిళను హత్య చేశారని, 2021 సెప్టెంబర్ 21న మాచర్ల మండలం బోధనపాడు గ్రామంలో ఉన్న ఏడూ సంవత్సరాల గిరిజన పాపను హత్య చేశారన్నారు. 2022 సెప్టెంబర్ 16వ తేదీన రాత్రి సుమారు 9 గంటల సమయంలో మాచర్ల మండలం అనుపు గ్రామంలోని గిరిజన మహిళైనా రామావత్ లీలా భాయ్‌ని హత్యాచారం చేసి హత్య చేశారన్నారు. వైసిపి ప్రభుత్వంలో గిరిజనులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఏపీలో దళితులూ, గిరిజనులు జీవించాలంటే భయపడుతున్నారన్నారు. అభివృద్ధి చేయడం ప్రభుత్వానికి చేతగాక దౌర్జన్యాలకు దిగుతున్నారని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, గిరిజనులకు సంభందించిన 12 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనత ఈ వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని దారు నాయక్ మండిపడ్డారు.

## జుట్టకు రంగేయకపోతే

# పెద్దమనిషివి అవుతావా అంబటి?

**● నువ్వ ఎప్పటికీ కాంబాబువే**

**● టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు**

అమరావతి: జుట్టుకి రంగేయనంత మాత్రాన నిన్ను పెద్ద మనిషిగా చూడరని మంత్రి అంబటి రాంబాబుకు టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు గట్టిగా చురకంటించారు. నిన్ను ఎప్పటికీ కాంబాబే అంటారని మంగళవారం ట్విటర్ వేదికగా రాంబాబుపై ఎదురుదాడి చేశారు. కోరికలు తీర్చమంటూ ఆడవాళ్లను వేధిస్తూ మెసేజ్‌లు పెట్టినంత కాలం నిన్ను కాంబాబు అని మాత్రమే అంటారని గట్టిగా కౌంటర్ ఇచ్చారు.

# శవం పక్కన సంతకాలు సేకరించింది ఎవరు?

**రోజాకు అనిత కౌంటర్**

అమరావతి: బాబాయ్ హత్యకు సీబీఐ విచారణ కోరింది ఎవరు? ఆ తర్వాత వద్దంది ఎవరు? అని తెలుగు మహిల రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ప్రశ్నించారు. ట్విటర్ వేదికగా మంగళవారం ఆమె మంత్రి రోజానుద్దేశించి పలు ప్రశ్నలు సంధించారు. శవం పక్కన సంతకాలు కోరింది ఎవరు? అని అడిగారు. అమ్మా చెల్లిని రోడ్డుకి ఈడ్చింది ఎవరు? వైఎస్సార్ ను పొట్టన పెట్టుకున్న ఐరన్ లెగ్ ఎవరు? అని అనిత నిలదీశారు.

# మూడు రాజధానుల పేరుతో జగన్‌రెడ్డి పొలిటికల్ డ్రామా ఆడుతున్నాడు

**● ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలి**

**: కళా వెంకట్రావు**



విజయనగరం: మూడు రాజధానులు అనేది జగన్మోహన్‌రెడ్డి ఆడుతున్న నాటకమని, ఉత్తరాంధ్ర అభివృద్ధి అని చెప్పి మూడున్నర ఏళ్లలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కళా వెంకట్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రాజధానుల పేరుతో జగన్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు ఎన్నికల్లో గెలవడం కోసం అమరావతికి అనుకూలంగా మాట్లాడిన జగన్‌రెడ్డి... నేడు అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు అంటూ మాట మార్చుతున్నారని అన్నారు. పరిపాలన వికేంద్రీకరణ గురించి మాట్లాడే వైసీపీ నేతలు ఇంత వరకు ఎక్కడా ఒక్క చిన్న అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన దాఖలాలు లేవన్నారు. అమరావతి రైతుల పాదయాత్రను అడ్డుకుంటామని చెబుతున్న వైసీపీ నాయకులు వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ఎందుకు అమ్మకానికి పెట్టారో చెప్పాలన్నారు. జగన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయకపోగా ఏపీ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారని కళా వెంకట్రావు ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో జగన్‌రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు.

# ఎన్టీఆర్‌ని అవమానిస్తే తెలుగుజాతి నిన్ను క్షమించదు

● పాలాభిషేకం చేసిన దేవినేని ఉమామహేశ్వరరావు, జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా గండేపల్లి సెప్టెంబర్ 27: 1986లో ఎన్టీఆర్ నిర్మించిన హెల్త్ యూనివర్సిటీకి ఆయన గుర్తుగా ఆ యూనివర్సిటీకి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అని నామకరణం చేయడం జరిగిందని, ఆ పేరును ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశ పూర్వకంగా తీసివేశారని, ఇలా అనేక కార్యక్రమాలతో జగన్ ప్రజల మనోభావాలు దెబ్బతీస్తున్నారని జ్యోతుల నెహ్రూ దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసిన రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓట్లు వేసి గెలిపించిన ప్రజల మనోభావాలు అభీష్టాలు గ్రహించి పరిపాలించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కాని జగన్ తాను ముఖ్యమంత్రి అయ్యాను కాబట్టి తన ఇష్టమొచ్చినట్లు చేస్తాననే భావనతో వ్యవహరిస్తున్నారని, దానికి తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. తెలుగుజాతి దైవంగా భావించే ఎన్టీఆర్ యూనిర్సిటీకి వై.ఎస్.ఆర్ పేరు పెడుతూ చెడు సాంప్రదాయాన్ని జగన్ అనుసరిస్తున్నారని, దాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. అని అన్నారు తెలుగువారు రాముడుగా కృష్ణుడిగా భగవంతుడిగా భావించే ఎన్.టి.రామారావు గారిని అవమానించడం తెలుగుజాతినే అవమానించట్లని తొందరలోనే నీకు తెలుగు ప్రజలు బుద్ధి చెబుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, చదరం చంటిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, శిలామంతుల వీరబాబు, యర్రంశెట్టి బాబ్జి, సుంకవిల్లి రాజారావు( రాజు) ముమ్మన కాశి విశ్వనాథ్, అక్కిన సుదర్శన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో జరుగుతున్నది బ్రహ్మోత్సవాలా.. జగనోత్సవాలా?

● తిరుపతి నగరాన్ని ఫ్లెక్సీలతో నింపేయడం దారుణం : టీడీపీ నేతల మండిపాటు

తిరుపతి: తిరుపతి నగరంలోని టీడీపీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి.నరసింహ యాదవ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సుగుణమ్మని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి.నరసింహయాదవ్, సుగుణమ్మ మాట్లాడుతూ... తిరుమలలో జరుగుతున్నది శ్రీవారి బ్రహ్మోత్సవాలా?...లేక జగనోత్సవాలా..? అని ప్రశ్నించారు. తిరుపతిని ఫ్లెక్సీల రహిత నగరంగా తీర్చిదిద్దుతామని అధికారులు చెబుతున్నా... నగరమంతా జగన్‌రెడ్డి ఫ్లెక్సీలే ఉన్నాయన్నారు. సీఎం జగన్ కూడా ప్లాస్టిక్, ఫ్లెక్సీలు నిషేధిస్తామన్నారని, నిషేధం అంటే ఇదేనా? అని టీడీపీ నేతలు ప్రశ్నించారు. తిరుపతిలో శ్రీవారి ఫ్లెక్సీలు లేకుండానే జగన్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు భక్తిభావంతో నిర్వహించాలి.. కానీ తిరుపతిలో శ్రీవారి భక్తులకు ఎక్కడా చూసినా జగనే కనిపిస్తున్నారని మండిపడ్డారు. దీనిపై నిరసన తెలిపితే



అరెస్ట్ చేసి స్టేషన్‌లకు తరలించడమా? ఇదెక్కడి న్యాయమని అన్నారు. అరెస్టు చేసినవారిలో తిరుపతి స్టేట్ యువత కార్యదర్శి రవి నాయుడు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుల్లెట్ రమణ,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, రాష్ట్ర మహిళా సెక్రెటరీ కుమారమ్మ , తిరుపతి జనరల్ సెక్రెటరీ మహేష్ యాదవ్, బీసీ సెల్ పార్లమెంట్ ప్రెసిడెంట్ ముద్రకోటి సదాశివం, టిఎన్టియుసి పార్లమెంట్ ప్రెసిడెంట్ జయ రామ్ రెడ్డి, పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ కరాటి చంద్ర,టీడీపీ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ,స్థానిక నేతలు ఉన్నారు.

# తిరుపతిలో తెలుగుయువత నేత రవినాయుడు హౌస్ అరెస్టు



తిరుపతి: తిరుపతికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో నగరంలో పలువురి పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. అందులో భాగంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడును పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి అలిపిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ దీనికంటే జైల్లో పెట్టాలని, జగన్ రెడ్డి పర్యటించాలంటే తెలుగుదేశం నాయకులను అరెస్ట్ చేస్తే గాని బయట వచ్చే ధైర్యం చేయలేకపోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు సాహితీవేత్తలను, కళాకారులు, స్వాతంత్ర సమరయోధులు, ఆదర్శప్రాయుల చిత్రాలను తొలగించి వైఎస్ఆర్సిపి పార్టీ రంగులు వేయటం సిగ్గుచేటని బ్రహ్మోత్సవాలకు జగన్మోహన్ రెడ్డి వస్తున్నట్లు లేదని వైసిపి ఉత్సవాలకు వస్తున్నట్లుందన్నారు.

# పాడేరులో గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పాడేరు: పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం దేవాపురం పంచాయతీ పులుసు మామిడి గ్రామంలో మంగళవారం బాదుడే బాదుడు కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం, పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి అల్లంగి సుబ్బలక్ష్మి, మండల తెలుగుదేశం యువత అధ్యక్షులు దుంబేరు విశ్వనాథం, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు బుక్కా జగదీష్, తెలుగుదేశం పార్టీ యువనాయకులు కూడా రాజేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధరలు దిగిరావాలంటే జగన్‌రెడ్డి దిగిపోవాలి: బి.కే పార్థసారథి



సత్యసాయిజిల్లా: పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం గొల్లపల్లి చంద్రగిరిలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బి.కే పార్థసారథి పాల్గొన్నారు. ప్రజలపై జగన్‌రెడ్డి వేస్తున్న పన్నుల భారం, ఛార్జీల మోతను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ధరల భారం పోవాలంటే జగన్‌రెడ్డి దిగిపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గం స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మాట తప్పడం మడమ తిప్పడం జగన్‌రెడ్డి నైజం

మార్కాపురం: వైసీపీ ప్రభుత్వం ప్రజలపై ఏ విధంగా కక్ష కట్టి ప్రజల నుండి రకరకాల పన్నుల రూపంలో దోపిడీ చేస్తున్నారో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం మార్కాపురం మండలంలోని వేములకోట గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత ఎన్నికల ముందు ఒక అవకాశం ఇవ్వండి అంటూ ప్రజలను ప్రాధేయపడి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అన్ని వర్గాలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. మాట తప్పడం, మడమ తిప్పడం జగన్ నైజమన్నారు.

# సర్వేపల్లిలో వందల కోట్ల మైనింగ్ స్కామ్



♦మీడియా సాక్షిగా బయటపెట్టిన సోమిరెడ్డి

**సర్వేపల్లి:** నెలకు 20 లక్షల క్యూబిక్ మీటర్లకుపైగా గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నారని, సర్వేపల్లి రిజర్వాయరుతో పాటు చెరువులు, పేదల భూముల్లో గ్రావెల్‌ను అక్రమంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి బ్యాచ్ తరలిస్తున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మాఫియా అక్రమాలను ప్రశ్నించిన టీడీపీ నేతలపై దొంగ కేసులు, రౌడీషీట్లు పెడుతున్నారని అన్నారు. ఇంతటి భారీ స్కామ్ జరుగుతుంటే కలెక్టర్, ఇరిగేషన్ ఎస్ఈ, ఈఈ, మైనింగ్ డీడీ, ఎస్పీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభివృద్ధి చేసిన వెంకటాచలం మండలం గ్రావెల్ మాఫియా కోరల్లో చిక్కుకోవడం బాధాకరమని, వెంకటాచలం మండలంలోని సర్వేపల్లి రిజర్వాయర్, రామదాసు కండ్రిగ, సత్రం భూముల్లో కాకాణి గోవర్ధన్ బ్యాచ్ మైనింగ్ మాఫియా చేసిన భారీ గోతులను మీడియాకు సోమిరెడ్డి చూపించారు. అక్రమ మైనింగ్‌తో ఏర్పడిన 30 అడుగుల లోతైన భారీ గోతులను స్వయంగా టేపుతో కొలత వేసిన మీడియాకు వివరించారు. సర్వేపల్లిలో గ్రావెల్‌ను మంత్రి దోచుకుంటుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వైసీపీ మూడేళ్ల పాలనలో ఊహించలేని స్థాయిలో కోట్ల రూపాయల విలువైన గ్రావెల్‌ను కొల్లగొట్టి సొమ్ము చేసుకున్నారని అన్నారు. ఇలాంటి దారుణాలు జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు? ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే గ్రావెల్ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలని సోమిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి పాలనను జనం అసహ్యించుకుంటున్నారు : తోయక జగదీశ్వరి



**కురుపాం:** జగన్‌రెడ్డి పాలనను జనం అసహ్యించుకుంటున్నారని, అయినా సిగ్గులేకుండా వైసీపీ మంత్రులు, నాయకులు ప్రజలపై దోచుకు తింటున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జియ్యమ్మవలస మండలం ఇటిక గ్రామంలో మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కోలుకోవాలంటే మళ్ళీ చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు, రాష్ట్ర పార్టీ ఎస్.టీ సెల్ సభ్యులు నందివాడ కృష్ణబాబు, అరుకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, తెలుగుయువత రాష్ట్రశాఖ సభ్యులు కోలా రంజిత్ కుమార్, ముదడ్ల సత్యంనాయుడు, గురాన శ్రీరామమూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమంలో షరతులు... ప్రజలపై బాదుడే బాదుడు

♦గుంటూరులో నిరసన వ్యక్తం చేసిన మహమ్మద్ నసీర్ అహ్మద్



**గుంటూరు:** సంక్షేమంలో షరతులు... ప్రజలపై బాదుడే బాదుడు నిర్వహిస్తూ జగన్‌రెడ్డి ప్రజల్ని పీల్చి పిప్పి చేస్తున్నారని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ మండిపడ్డారు. మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో స్థానిక 1వ వార్డులోని వెంకటేశ్వర కాలనీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలతో రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజలపై అనేక ధరల భారాలు, పన్నుల మోతతో పీక్కుతింటున్నారని, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని మండిపడ్డారు. దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ తగిన బుద్ధి చెప్పాలని కోరారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్న ఆయన టీడీపీ అధికారంలోకి వస్తే నిత్యావసరల ధరలు, ఛార్జీల మోత తగ్గిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 1వడివిజన్ టీడీపీ నాయకులు మరియు కార్పొరేటర్లు, కార్పొరేటర్ అభ్యర్థులు, రాష్ట్ర, పార్లమెంటరీ, నగర పార్టీ నాయకులు, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గం మహిళా విభాగం మహిళలు,గుంటూరు తూర్పు డివిజన్ ప్రెసిడెంట్ మరియు కార్యవర్గం, అనుబంధ విభాగం నాయకులు, గుంటూరు తూర్పు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీల అమలు గాలికి

● అరవిందబాబు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



**నరసరావుపేట:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే గాలికి వదిలేసి, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసీపీ పాలకులను ఇంటికి పంపాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని 1వ వార్డు సాయి నగర్‌లో స్థానిక టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో చదలవాడ అరవింద బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పింఛన్ ఇస్తామని అధికారంలోకి వచ్చిన జగన్ ఒక్కరికీ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఆర్థిక భారం పేరిట నిత్యావసరాల సరుకుల ధరలను ఆకాశాన్ని అంటించిన ఘనత వైసీపీదేనన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను చదలవాడ వివరించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్‌ఛార్జ్ కొల్లి లక్ష్మీ నరసింహారావు, వార్డ్ ప్రెసిడెంట్ పొలయ్య,అల్లబక్షు,కసా హనుమంతరావు మరియు పట్టణ టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాక్షసపాలనకు చరమగీతం పాడాలి : పాశం సునీల్



**గూడూరు:** రాష్ట్రంలో నడుస్తున్న రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పాశం సునీల్‌కుమార్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం చిట్టమూరు మండలం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్-11, ఇన్‌ఛార్జ్ గణపర్తి కిషోర్ నాయుడు, పరిధిలోని యూనిట్ ఇన్‌చార్జ్, బూత్ కన్వీనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి 25 వేల ఓట్లను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి దానికి ఒకరిని క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌గా నియమించామని, పోలింగ్ బూతులలోని 5 వేల ఓటర్లను ఒక యూనిట్‌గా చేసి దానికి ఒకరిని యూనిట్ ఇన్‌ఛార్జ్‌గా నియమించామని తెలిపారు. ప్రతి 120 మంది ఓటర్లుకు ఒక్కరిని నియమించే విధముగా యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు బాధ్యత తీసుకుని త్వరగా నియమించి పార్టీ కార్యాలయానికి అందించాలన్నారు. రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనకు వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో దళిత ప్రజాప్రతినిధులే టార్గెట్‌గా వైసిపి గూండా రాజకీయం





## నిన్న టిడిపి దళిత కౌన్సిలర్ మల్లికార్జునపై దాడి

## నేడు మరో దళిత కౌన్సిలర్ విజయ కుమార్‌పై దాడి



## ఎన్నాళ్ళు ఇలా అరాచకాలతో నెట్టుకొస్తారు?